Website: www.subhatelangana.in

RNI-TELTEL/2017/72695

మంగళవారం
8 అక్టోబర్ 2024

ఎడిటర్:
నాగళ్ళ చంద్రశేఖర్

సంపుటి : 8
సంచిక : 152
పేజీలు : 6
వెల : 3/-

# శుభ తెలంగాణ

ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక

మేడ్చల్

Circulated at Hyderabad, Rangareddy, Warangal, Karimnagar, Khammam, Nalgonda, Nizambad, Medak, Adilabad, Mahaboobnagar



## ఫలప్రదంగా చర్చలు

- మాల్దీవులు అధ్యక్షుడి యూటర్న్..
- భారత్‌కు రాగానే మారిన మాట తీరు
- త్వరలో మాల్దీవుల్లో ప్రధాని మోదీ పర్యటన
- ఇరు దేశాలకు చెందిన కొన్ని రంగాలలో ఆర్థిక సంబంధాలు, కనెక్టివిటీ, సాంస్కృతిక అనుసంధానం, సహకారాన్ని మెరుగుపరచడానికి గల మార్గాలను ఈ సమావేశంలో చర్చించాం"
- మాల్దీవుల్లో పర్యటించాల్సిందిగా మహమ్మద్ ముయిజ్జు ఆహ్వానాన్ని ప్రధాని నరేంద్ర మోదీ అంగీకరించినట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడి
- 10 నెలలుగా నెలకొన్న అనిశ్చితికి తెరపడినట్లయింది
- గతంలో భారత ప్రధానిని, భారత్‌ని తక్కువ చేస్తూ మాల్దీవుల మంత్రులు చేసిన వ్యాఖ్యలు పెను దుమారాన్ని రేపాయి.


# మూసీ నదిలోకి మురికి పోనియ్యం

- రూ.17,000 కోట్లతో సీవరేజ్ ప్రాజెక్టు.. అమృత్ 2 కింద సాయం చేయండి
- 7,444 కిలోమీటర్ల మేర సివరేజ్‌ల నిర్మాణం
- 27 మునిసిపాలిటీలు కలిపి మాస్టర్ ప్లాన్
- మెట్రో రెండో దశ భారం సగం భరించాలి
- కేంద్ర మంత్రి ఖట్టర్‌కు సీఎం రేవంత్ విజ్ఞప్తి
- సివరేజ్ డీపీఆర్‌ను అందజేసిన ముఖ్యమంత్రి
- వరద నష్టం పనులకు రూ.5438 కోట్లివ్వండి
- ఆదిలాబాద్, మంచిర్యాల, కుమ్రంభీమ్ జిల్లాల్ని నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలుగా ప్రకటించండి
- విభజన సమస్యలను పరిష్కరించండి



**శుభ తెలంగాణ న్యూఢిల్లీ**

మూసీ ప్రక్షాళన విషయంలో దూకుడు మీదున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్ నగరంలోని సీవరేజ్‌ను మూసీలో కలవకుండా చూసేందుకు ఉద్దేశించిన హైదరాబాద్ సమగ్ర సీవరేజీ మాస్టర్ ప్లాన్(సీఎసఎంపీ)కు కేంద్ర ప్రభుత్వం సాయం కోరారు. మాస్టర్ ప్లాన్‌ను అమృత్ 2.0లో చేర్చి ఆర్థిక సహాయం అందించాలని కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ను అభ్యర్థించారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల ముఖ్యమంత్రుల సమావేశంలో పాల్గొనేందుకు ఢిల్లీకి వచ్చిన రేవంత్‌రెడ్డి సోమవారం నిర్మాణ్ భవన్‌లో ఖట్టర్‌తో భేటీ అయ్యారు. హైదరాబాద్‌తో పాటు సమీప 27 పురపాలక సంఘాలతో కలుపుకొని 7,444 కి.మీ మేర రూ.17,212.69 కోట్లతో సీఎసఎంపీకి - మిగతా3లో



## రాష్ట్రానికి వచ్చే ఆదాయం పడిపోయింది

- హైడ్రా హైరానాతో 2 నెలల్లో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పడిపోయింది
- రిజిస్ట్రేషన్లు పడిపోయాయి... ఆదాయం తగ్గిపోయింది
- హైదరాబాద్‌ను కాపాడుకోవటం చేతకాక, సామాన్యులపైకి బుల్డోజర్స్ పంపి భయాన్ని సృష్టించాడు.
- పనిమంతుడని పందిరేపిస్తే.. పిల్లి తోక తగిలి కూలిందట..
- రేవంత్‌పై కేటీఆర్ తీవ్ర విమర్శలు

**శుభ తెలంగాణ హైదరాబాద్**

కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. పనిమంతుడని పందిరేపిస్తే పిల్లి తోక తగిలి కూలిందట.. గట్లనే ఉంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరు అని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణకు గుండెకాయ వంటి హైదరాబాద్‌ను కాపాడుకోవటం చేతకాక, సామాన్యులపైకి బుల్డోజర్స్ - మిగతా3లో



## బొగ్గు గనిలో భారీ పేలుడు

- ఏడుగురు దుర్మరణం
- పలువురు గాయాలు..
- ప్రమాదకరంగా కొందరి పరిస్థితి
- పేలుడు ధాటికి బొగ్గు గని సమీపంలోని పార్కింగ్ వాహనాలు సైతం ధ్వంసం
- గంగారామ్‌చక్ మైనింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన గనిలో బొగ్గు వెలికి తీసేందుకు బాంబులు పెడుతుండగా ఈ పేలుడు సంభవించినట్టు సమాచారం

# టీడీపీలోకి తీగల కృష్ణారెడ్డి?

- చంద్రబాబును కలిసిన తీగల కృష్ణారెడ్డి, మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు
- ఏపీ సీఎంను తన మనవరాలి పెళ్లికి ఆహ్వానించనున్న మల్లారెడ్డి
- ఈ భేటీ అనంతరం టీడీపీలో చేరుతున్నట్లు ప్రకటించిన తీగల కృష్ణారెడ్డి



**శుభ తెలంగాణ హైదరాబాద్**

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుతో పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి భేటీ అయ్యారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఆయన అల్లుడు రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, తీగల కృష్ణారెడ్డి జూబ్లీహిల్స్ లోని చంద్రబాబు నివాసంలో ఆయన్ను కలిశారు. ఈ సందర్భంగా తీగల కృష్ణారెడ్డి కీలక ప్రకటన చేశారు. తాను టీడీపీలో చేరుతున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం ఆయన బీఆర్ఎస్ పార్టీలో - మిగతా3లో


# ప్రైవేటీకరణ వైపే ఆర్టీసీ అడుగులు?

- తగ్గుతున్న సొంత బస్సులు, కార్మికులు
- త్వరలో వెయ్యి ప్రైవేట్ ఈవీ బస్సులు
- మహాలక్ష్మి పథకం బస్సులపై చిన్నచూపు
- సూపర్ లగ్జరీ, ఏసీ బస్సులపైనే ఆసక్తి



**శుభ తెలంగాణ హైదరాబాద్**

ఆర్టీసీకి అద్దె బస్సులతో ప్రమాదం పొంచి ఉన్నదని కార్మికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. కాంగ్రెస్ సర్కారు వచ్చాక సొంత బస్సులను కొనుగోలు చేయకుండా అద్దె బస్సులను ప్రవేశపెట్టడం వారి అనుమానాలకు బలం చేకూరుస్తున్నది. తెలంగాణ ఏర్పడినప్పుడు ఆర్టీసీకి 10,450 బస్సులు, 57,254మంది కార్మికులు ఉండేవారు. ఈ ఏడాది జూన్‌నాటికి బస్సుల సంఖ్య 9,149, సిబ్బంది సంఖ్య 40,415 మందికి పడిపోయింది. గతంలో అద్దె బస్సులు - మిగతా3లో



## వామపక్ష తీవ్రవాదంపై తుది సమరానికి సమయం ఆసన్నం

- దేశంలో వామపక్ష తీవ్రవాదం చివరి దశలో ఉంది
- 2026 మార్చి నాటికి దేశం ఆ సమస్య నుంచి విముక్తి కానున్నట్లు ఆయన వెల్లడి
- వామపక్ష తీవ్రవాద హింస వల్ల మరణించిన వారి సంఖ్య 100 కన్నా తక్కువకు పడిపోయింది
- ప్రస్తుతం 80 శాతం నక్సల్స్ కేడర్ చత్తీస్‌ఘడ్‌లో మాత్రమే ఉంది
- కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా

# ప్రజా అజెండా తప్పా.. వ్యక్తిగత అజెండా లేదు

- అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై సర్కార్ ఉక్కుపాదం మోపుతుంది.
- తప్పుడు ఆరోపణలతో ప్రజలను తప్పదోవ పట్టిస్తున్నారు
- హైదరాబాద్ అంటనే.. రాక్స్, లేక్స్, పార్క్స్
- హైడ్రాపై తప్పుడు ప్రచారం మానుకోవాలి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- హైదరాబాదులో చెరువుల్లో ఆక్రమణలు
- హైడ్రా తీసుకువచ్చి ఆక్రమణలు తొలగిస్తున్న కాంగ్రెస్ సర్కారు
- ప్రజలకు మేలు చేస్తుంటే తప్పుడు ప్రచారాలేంటన్న భట్టి



**శుభ తెలంగాణ హైదరాబాద్**


తెలంగాణలో నాలాలు, చెరువులు అక్రమించి.. అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై రేవంత్ రెడ్డి సర్కార్ ఉక్కుపాదం మోపుతుంది. అందులోభాగంగా హైడ్రాను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే ఈ హైడ్రాపై విపక్షాలు ఆరోపణలు గుప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సోమవారం హైదరాబాద్‌లో స్పందించారు. హైడ్రా పేరుతో తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తప్పుడు ఆరోపణలతో ప్రజలను తప్పదోవ పట్టిస్తున్నారంటూ విపక్షాలపై ఆయన మండిపడ్డారు. హైడ్రాపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారన్నారు. హైదరాబాద్ అంటనే.. రాక్స్, లేక్స్, పార్క్స అని ఆయన ఈ సందరరేగా అభివరి?ంచారు. హైదరాబాద్ నగరాన్ని భవిష్యత్తు తరాలకు అందించాలన్నదే తమ - మిగతా3లో



## ప్రతీ ఒక్కరు బీసీ సంక్షేమ గౌరవాన్ని కాపాడాలి

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా పాలనలో విద్యకు ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తుందని స్పష్టం
- ఇప్పటికే పాఠశాలలో 1100 కోట్లతో 25 వేల స్కూల్‌లకు మౌలిక సదుపాయాలు కల్పించా
- గత 10 సంవత్సరాలుగా బదిలీలు, ప్రమోషన్లు లేక ఇబ్బందులు పడుతున్న ఉపాధ్యాయ లోకానికి 19 వేల ప్రమోషన్లు ,35 వేల బదిలీలు చేపట్టాం
- ప్రతి స్కూల్‌కు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం
- డ్రింకింగ్ వాటర్ సదుపాయాలు కల్పిస్తున్నాం
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

# ఫలప్రదంగా చర్చలు..



**ఢిల్లీ:** మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ మొయిజ్జు భారత పర్యటనలో కీలక వ్యాఖ్యలు చేశారు. నాలుగు రోజుల పర్యటన నిమిత్తం ఆదివారం ఇండియాకు వచ్చిన మొయిజ్జుకు భారత ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ఘన స్వాగతం పలికారు. ఢిల్లీలోని హైదరాబాద్ హౌజ్‌లో ఇవాళ మొహమ్మద్ మొయిజ్జు భారత దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్మ, ప్రధాని మోదీ,ముయిజ్జుల సమావేశం జరిగింది.

ఈ మేరకు ఆయన ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. "మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జును భారత్‌కు రావడాన్ని నేను స్వాగతిస్తున్నా. వాతావరణ మార్పు, నీటి వనరులు, వ్యవసాయం, మత్స్య పరిశ్రమ, ఇరు దేశాలకు చెందిన కొన్ని రంగాలలో ఆర్థిక సంబంధాలు, కనెక్టివిటీ, సాంస్క ృతిక అనుసంధానం, సహకారాన్ని మెరుగుపరచడానికి గల మార్గాలను ఈ సమావేశంలో చర్చించాం"అని మోదీ పేర్కొన్నారు. మాల్దీవుల్లో పర్యటించాల్సిందిగా మహమ్మద్ ముయిజ్జు ఆహ్వానాన్ని ప్రధాని నరేంద్ర మోదీ అంగీకరించినట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ఈ విషయాన్ని ధ్రువీకరించారు. సమావేశం అనంతరం జరిగిన జాయింట్ ప్రెస్ కానారేన్స్‌లో మొయిజ్జు కీలక వ్యాఖ్యలు చేశారు. తనని భారత్‌కు ఆహ్వానించినందుకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మకు క ృతజ్ఞతలు తెలిపారు. తనకు ఘనంగా స్వాగతం పలికిన ప్రధాని మోదీకి, దేశ ప్రజలకు కూడా కృతజ్ఞతలు చెబుతున్నానని అన్నారు. మాల్దీవులలో పర్యటించే వారిలో భారతీయులే అధికం కావడంతో వీరి సమావేశంలో టూరిజం అంశం కూడా ప్రధానంగా చర్చకొచ్చింది. ఇప్పటికే ఎంతో మంది భారతీయులు మాల్దీవులను సందర్శిస్తుంటారని.. భవిష్యత్తులో మరింత మంది సందర్శిస్తారని కోరుకుంటున్నానని మొయిజ్జు అన్నారు.

'మాల్దీవులకు అవసరం వచ్చిన ప్రతిసారి భారత్ వెన్నంటి ఉంది. స్నేహ హస్తం అందిస్తోంది. అలాగే తమ దేశ ఆర్థికాభివ ృద్ధిలో భారత్‌ది ఎంతో కీలక పాత్ర' అని మాల్దీవులు అధ్యక్షుడు మొహమ్మద్ మొయిజ్జు అభిప్రాయపడ్డారు. ఏళ్ల తరబడి మాల్దీవులకు అండగా నిలుస్తోన్న ప్రధాని మోదీతోపాటు భార తీయులకు తాను క ృతజ్ఞతలు చెప్పుకుంటున్నట్లు పేర్కొన్నారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ.. భారత్, మాల్జీవుల బంధం వందల ఏళ్ల నాటిదన్నారు. అయితే గతంలో మొయిజ్జు చేసిన వ్యాఖ్యలకు ఈ వ్యాఖ్యలు పూర్తి భిన్నంగా ఉండటం గమనార్హం. ఇప్పుడు మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ మొయిజ్జు భారత పర్యటనలో చేసిన సానుకూల వ్యాఖ్యలతో ఒక రకంగా భారత్, మాల్దీవుల మధ్య గత 10 నెలలుగా నెలకొన్న అనిశ్చితికి తెరపడినట్లయింది. గతంలో భారత ప్రధానిని, భారత్‌ని తక్కువ చేస్తూ మాల్దీవుల మంత్రులు చేసిన వ్యాఖ్యలు పెను దుమారాన్ని రేపాయి. దాంతో రెండు దేశాల మధ్య దూరం పెరిగింది. అదే సమయంలో ప్రధాని మోదీ లక్షద్వీప్‌లో పర్యటించి ఆ ప్రాంతంలోని అందాల గురించి ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దాంతో ఇండియన్ టూరిస్టులను మాల్దీవ్స్ వెళ్లకుండా లక్షద్వీప్ వైపు మళ్లించే యోచనలోనే ప్రధాని మోదీ అక్కడ పర్యటించారనే అభిప్రాయం వ్యక్తమైంది. అంతేకాదు.. భారత్ వైపు నుంచి 'బాయ్‌కాట్ మాల్దీవ్స్' అనే నినాదం కూడా వైరల్ అయింది. అప్పటి నుంచి రెండు దేశాల మధ్య అనిశ్చిత పరిస్థితులు ఏర్పడినప్పటికీ.. తాజాగా మొయిజ్జు మాట్లాడిన తీరు ఆ పరిస్థితిని మార్చేసింది.

**5 రోజుల పర్యటన..**

మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు ద్వైపాక్షిక చర్చల కోసం తొలిసారి భారత్‌లోకి అడుగుపెట్టారు. సుమారు 12 మంది మంత్రులు, సీనియర్ అధికారులతో ఆదివారం న్యూఢిల్లీ చేరుకున్న ముయిజ్జును కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్ స్వాగతించారు. ఇంతకు ముందు జూన్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారోత్సవానికి ముయిజ్జు హాజరయ్యారు. ఈసారి భారత్‌లో ఐదు రోజులు పర్యటించనున్న ముయిజ్జు.. రాష్ట్రపతి ద్రౌపదిముర్మ, ప్రధాని మోదీతో సమావేశమయ్యారు. ముంబయి, బెంగళూరులో జరిగే పలు కార్యక్రమాల్లోనూ పాల్గొంటారు. ఈ క్రమంలోనే ప్రధానిమోదీతో ముయిజ్జు సోమవారం సమావేశమయ్యారు. గతేడాది నవంబరులో ముయిజ్జు మాల్దీవుల అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి భారత్‌తో ఆ దేశ సంబంధాలు దెబ్బతిన్నాయి. చైనా మద్దతుదారుగా పేరొందిన ముయిజ్జు.. తమ దేశంలోని భారత సైనికులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా ఢిల్లీ బయలుదేరే ముందు బీబీసీతో మాట్లాడిన ముయిజ్జు.. ఆర్థిక సంక్షోభంలో ఉన్న మాల్దీవులకు భారత్ అండగా ఉంటుందన్న ఆశాభావం వ్యక్తంచేశారు.

## తేజస్వి యాదవ్ ఏసీలు, సోఫాలు ఎత్తుకెళ్లారు.. బీజేపీ సంచలన ఆరోపణలు



రాష్ట్రీయ జనతాదళ్ నేత, బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్‌పై బీజేపీ సంచలన ఆరోపణలు చేసింది. అధికారిక నివాసాన్ని ఖాళీ చేసే సమయంలో అందులోని వస్తువులను ఎత్తుకెళ్లారని ఆరోపించింది. ఏసీలు, సోఫాలు, బెడ్ ట్యాప్స్ లాంటివి మిస్సయ్యాయని పేర్కొంది. ఆర్జేడీ-జేడీయూ-కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వ హయాంలో తేజస్వి ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత ప్రభుత్వం పడిపోవడంతో డిప్యూటీ సీఎం పదవిని కోల్పోయారు. ఈ క్రమంలోనే పట్నాలోని ఆయన అధికారిక నివాసాన్ని ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరికి కేటాయిస్తూ ఇటీవల నితీశ్ కుమార్ సర్కారు నిర్ణయం తీసుకుంది. దాంతో గత ఆదివారం తేజస్వి ఆ నివాసాన్ని ఖాళీ చేశారు. బంగ్లాను ఖాళీ చేసిన తర్వాత వెళ్లి చూడగా అందులోని పలు వస్తువులు కనిపించకుండా పోయాయని బీజేపీ మీడియా ఇన్‌ఛార్జి దానిశ్ ఇక్బాల్ వెల్లడించారు. ఏసీ, బెడ్, సోఫాలు, మొక్కల కుండీలు, జిమ్ పరికరాలు, వాష్‌రూమ్‌లో నల్లాలు కూడా పట్టుకెళ్లిపోయారని ఆరోపించారు. ఏయే వస్తువులను తీసుకెళ్లారో ఆ జాబితాను త్వరలోనే విడుదల చేస్తామన్నారు. దాంతో ఈ అంశం చర్చనీయాంశంగా మారింది. ఈ ఆరోపణలపై ఆర్జేడీ స్పందించాల్సి ఉంది.

## జేడీయూకి 20 సీట్లు కూడా రావు





బీహార్‌లో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 220 సీట్లు గెలుస్తామని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ చేసిన ప్రకటనకు జన్ సూరజ్ పార్టీ వ్యవస్థాపకుడు, నాయకుడు ప్రశాంత్ కిషోర్ కౌంటర్ ఇచ్చారు. నితీశ్ కుమార్ పార్టీకి 20 సీట్లు కూడా దక్కవని అన్నారు. బీజేపీ, నితీశ్ కుమార్‌లు ఎన్నికల్లో ఓటమిని చవిచూడాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. ప్రశాంత్ కిశోర్ గత కొంతకాలంగా నితీశ్ కుమార్‌పై విమర్శలు గుప్పించారు. నితీశ్ కుమార్ రాజకీయంగా భారంగా మారారని, ఆయనతో ఏ పార్టీ పొత్తు పెట్టుకోదని, ఒకవేళ పెట్టుకున్నా ఆ పార్టీ మునగడం ఖాయమని ప్రశాంత్ కిశోర్ చెప్పారు. నితీశ్ కుమార్‌పై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లిందని అన్నారు. ఆయన ఎన్డీఏ కూటమితో వెళ్లినా, మహా కూటమితో వెళ్లినా ప్రజలు ఓడించడం ఖాయమని చెప్పారు. బీజేపీకి కూడా అదే పరిస్థితి ఉంటుందని, బీహార్ సర్కారులో భాగస్వామిగా ఉన్న బీజేపీ ఇక్కడి ప్రజల సంక్షేమం కంటే ఢిల్లీలో పార్టీ ప్రయోజనాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నదని ఆరోపించారు.

## ఐఏఎఫ్ కోరిన దానికి మించి సౌకర్యాలు కల్పించాం: తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్





**చెన్నై:** ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ (ఐఏఎఫ్) కోరిన దానికి మించిన సౌకర్యాలను ప్రభుత్వం కల్పించిందని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ తెలిపారు. ఎయిర్ షో సందర్భంగా మరణించిన వారి కుటుంబాలకు 5 లక్షల చొప్పున నష్టపరిహారాన్ని ప్రకటించారు. చెన్నైలోని మెరీనా బీచ్‌లో ఆదివారం నిర్వహించిన ఎయిర్ షో చూసేందుకు లక్షలాది మంది ప్రజలు తరలివచ్చారు. ఈ నేపథ్యంలో వేడి తట్టుకోలేక, ఊపిరి అందక, లోకల్ స్టేషన్ వద్ద తొక్కిసలాట వంటి కారణాల వల్ల ఐదుగురు మరణించగా వందలాది మంది అస్వస్థతకు గురై ఆసుపత్రి పాలయ్యారు. కాగా, సీఎం స్టాలిన్ ఈ సంఘటనపై సోమవారం స్పందించారు. ఎయిర్ షో కోసం రాష్ట్ర అధికారులు అవసరమైన సహకారం, సౌకర్యాలను అందించారని తెలిపారు. వైమానిక దళం కోరిన దాని కంటే మించిన ఏర్పాట్లను అధికారులు చేశారని చెప్పారు. అయితే ఊహించిన దానికంటే ఎక్కువ మంది ప్రజలు వచ్చారని అన్నారు. మరోవైపు ఎయిర్ షో తర్వాత ప్రజలు తిరిగి వెళ్లేటప్పుడు తమ వాహనాలను, పబ్లిక్ రవాణాను చేరుకోవడంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నట్లుగా తనకు తెలిసిందని సీఎం స్టాలిన్ అన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి పెద్ద ఈవెంట్లు జరిగినప్పుడు ఈ అంశాలపై మరింత శ్రద్ధ చూపుతామని, ఆ మేరకు ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. అలాగే మరణించిన వారి కుటుంబాలకు 5 లక్షల చొప్పున నష్టపరిహారాన్ని ప్రకటించారు.

## ప్రభుత్వం ఏర్పాటుకు కాకపోయినా.. పీడీపీ మద్దతు స్వీకరిస్తాం

శ్రీనగర్: జమ్ముకశ్మీర్‌లో ప్రభుత్వం ఏర్పాటు కోసం కాకపోయినా పీడీపీ అధినేత్రి మెహబూబా ముఫ్తీ మద్దతును తమ పార్టీ స్వీకరిస్తుందని నేషనల్ కానారేన్స్ (ఎన్సీ) చీఫ్ ఫరూక్ అబ్దుల్లా తెలిపారు. జమ్ముకశ్మీర్‌ను రక్షించడానికి అన్ని పార్టీలు కలిసి ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, ఎన్సీ కూటమి విజయం సాధిస్తుందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. ఈ నేపథ్యంలో ఆ కూటమికి మద్దతు ఇచ్చేందుకు పీడీపీ సిద్ధంగా ఉందన్న వార్తలపై ఫరూక్ అబ్దుల్లా స్పందించారు. 'మాకు అవసరం లేకపోయినా, మేం (పీడీపీ) మద్దతు తీసుకుంటాం. ఎందుకంటే మనం ముందుకు వెళ్లాలంటే కలిసి పని చేయాలి. ఈ రాష్ట్రాన్ని కాపాడటానికి మనమందరం కృషి చేయాలి. ఈ రాష్ట్రం చాలా ఇబ్బందుల్లో ఉంది' అని అన్నారు. కాగా, ఎన్నికల తర్వాత పొత్తుపై మెహబూబా ముఫ్తీతో తాను మాట్లాడలేదని ఫరూక్ అబ్దుల్లా స్పష్టం చేశారు. తమ కూటమికి మద్దతిస్తానన్న ఆమెకు హ ృదయపూర్వక క ృతజ్ఞతలు తెలియజేస్తున్నానని చెప్పారు. మేమంతా కలిసి ఈ రాష్ట్రాన్ని నిర్మించడానికి ప్రయత్నిస్తామని అన్నారు.


## ముస్లింలకు నేను చేసే హెచ్చరిక ఇదే.. కిరణ్ రిజిజు కీలక వ్యాఖ్యలు



**ఇంటర్నెట్ డెస్క్:** కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు కాంగ్రెస్‌పై మండిపడ్డారు. ముస్లింలను ఏమారుస్తూ హిందువుల్లో చీలికలు తెచ్చే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ ముస్లింలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తోందని చెప్పారు.


"ఎన్నికల టైంలో 15 శాతం ఓట్లు కచ్చితంగా తమకే అని కాంగ్రెస్ చెప్పుకుంటుంది. ఇది ఆ పార్టీ ఆలోచనా ధోరణికి అద్దం పడుతోంది. ముస్లింలను కాంగ్రెస్ ఓటు బ్యాంకుగా చూస్తుందన్న విషయం అందరికీ తెలుసు. ఇది ముస్లింలకు భారీ నష్టం చేస్తోంది" అని జాతీయ మీడియాకు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. తాజాగా ఆ వీడియోను ఎక్స్ వేదికగా పంచుకున్న మంత్రి రిజిజు.. హిందూ ముస్లింలను ఉద్దేశించి పలు కీలక వ్యాఖ్యలు చేశారు. "ముస్లింలకు నేను చేసే హెచ్చరిక ఏంటంటే.. మీరు కాంగ్రెస్‌కు ఓటు బ్యాంకుగా మారకండి. ఇక హిందువులు, ఇతరులకు హెచ్చరిక ఏంటంటే.. మీరు కాంగ్రెస్ అనుసరిస్తున్న విభజించి పాలించే విధానానికి బాధితులుగా మిగలొద్దు" అని వ్యాఖ్యానించారు. ముస్లింలు ఎప్పటికీ తమకే ఓటు వేస్తారని కాంగ్రెస్ భావిస్తుంటుందని మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. ఇలాంటి ఆలోచనా తీరుతో ముస్లిం సామాజిక వర్గం ఎలా అభివ ృద్ధి చెందుతుందని ప్రశ్నించారు. ఒకప్పుడు బీఆర్ అంబేద్కర్ న్యాయశాఖ మంత్రిగా రాజీనామా చేసిన తరువాత కూడా కాంగ్రెస్ ఆయనను అవమానిస్తూనే ఉందని మండిపడ్డారు. హిందువుల్లో చీలికలు తెస్తూ ముస్లింలను ఎప్పటికీ తమ ఓటు బ్యాంకుగా నిలబెట్టుకోవడమే కాంగ్రెస్ వ్యూహమని ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఎస్సీ, ఎస్టీ వర్గాలు ఎదుర్కొనే సమస్యల గురించి రాహుల్‌కు ఏమీ తెలీదు. అయినా, ఆయన నిత్యం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల గురించి మాట్లాడుతుంటారు. అలాగే మాట్లాడాలని ఆయనకు తర్ఫీదునిచ్చారు" అని అన్నారు. ఇటీవల మంత్రి మరో సభలో మాట్లాడుతూ కాంగ్రెస్ గత 60 ఏళ్లుగా ముస్లింలను పేదవారిగా మార్చేసిందని అన్నారు. "నేను ముస్లింలను ఒకటే అడగ దలుచుకున్నా.. ఈ 60 ఏళ్లల్లో మిమ్మల్ని పేదలుగా మార్చింది ఎవరు? కాంగ్రెస్సే... నేడు ప్రధాని మోదీ మీకు బ్యాంక్ అకౌంట్లు తెరుస్తున్నారు. ఇళ్లు నిర్మించి ఇస్తున్నారు. నీరు, విద్యుత్, లోన్లు వంటివన్నీ అందజేస్తున్నారు. భారతీయులందరినీ ఆయన సమద ృష్టితో చూస్తారు. ప్రయోజనాలన్నీ అందరికీ చేరాలని కోరుకుంటారు. మరి ముస్లింలు అందరూ కాంగ్రెస్‌కే ఓటు ఎందుకు వేయాలి? ఒక వర్గాన్ని ఇలా దుర్వినియోగపరచడం చాలా తప్పు. నేను కాంగ్రెస్‌కు చేసే హెచ్చరిక ఒకటే.. ముస్లింలను మీరు ఓటు బ్యాంకుగా మార్చొద్దు. ఈసారి వారు కాంగ్రెస్‌కు ఓటు వేయకుండా ప్రయత్నిస్తాం. స్పష్టమైన సందేశంతో ప్రజలు ముందుకు వెళతాం" అని అన్నారు.

## అమిత్‌షా సమావేశంపై నారాయణ సంచలన వ్యాఖ్యలు




**న్యూఢిల్లీ :** వామపక్ష తీవ్రవాదంపై కేంద్రమంత్రి అమిత్ షా అధ్యక్షతన జరుగుతున్న సమావేశంపై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ... దేశంలో రేప్‌లు, మర్డర్స్ జరుగుతున్నాయని ముందు వాటిపై ఫోకస్ పెట్టాలని హితవుపలికారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఇజ్రాయెల్ మోడల్‌ను అమలు చేస్తున్నారని మండిపడ్డారు. అన్నలు ఆలోచించాలని.. మారిన పరిస్థితులకు అనుగుణంగా ఉద్యమాల్లో మార్పులు తెచ్చుకోవాలని సూచించారు. ప్రజలతో కలిసి అన్నలు పోరాడాలని అన్నారు. రేప్‌లు చేసే వాళ్లకు బెయిల్ ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డేరా బాబాకు బెయిల్ ఇచ్చారని.. ఎన్నికలు వచ్చాయనే ఆయనకు బెయిల్ ఇచ్చారంటూ వ్యాఖ్యలు చేశారు. ఘోరాతి ఘోరాలు చేసిన డేరా బాబాకు పంజాబ్, హర్యానా ఎన్నికల సమయంలో బెయిల్ ఇచ్చారన్నారు. వరవరరావు లాంటి వాళ్లకు మాత్రం బెయిల్ రాదని.. ఆయన మాత్రం బాంబేలోనే ఉండాలంటూ విరుచుకుపడ్డారు. జమ్ము కాశ్మీర్‌లో దొడ్డి దారిన ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు బీజేపీ ప్రయత్నాలు మొదలుపెట్టిందన్నారు. జమ్ము కాశ్మీర్‌లో ఐదు మంది ఎమ్మెల్యేలను ముందే నామినేట్ చేశారన్నారు. రేపు ఓట్ల లెక్కింపు సమయంలో సీట్లు గెలవకుండా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు బీజేపీ ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. ప్రజల మద్దతు ఉంటే బీజేపీ ఇలా ఎందుకు చేస్తుందని ప్రశ్నించారు. ప్రధాని మోడీ విదేశీ పర్యటనలన్నీ నిష్ప్రయోజనమన్నారు. బీహార్, మణిపూర్లలో ప్రధాని పర్యటించరని.. బీహార్‌లో వరదలు వచ్చి జనం ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. మణిపూర్ రావణ కష్టంలా కాలుతోందన్నారు. అయినప్పటికీ ప్రధాని చాలా ఘోరంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. బీహార్ వరదలను జాతీయ విపత్తుగా తక్షణం గుర్తించాలని డిమాండ్ చేశారు. బీహార్‌లో సగం జిల్లాలు కరువు, సగం జిల్లాలో వరద బీభత్సం స ృష్టిస్తోందన్నారు. నేపాల్ ప్రభుత్వంతో మాట్లాడి ఇలాంటి విపత్తు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నేపాల్ దేశంతో మాట్లాడాలి బీహార్ ప్రజలను కాపాడాలని నారాయణ డిమాండ్ చేశారు. కాగా.. మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఢిల్లీలో కేంద్ర హోంశాఖ సమీక్ష ప్రారంభమైంది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షత ఈ సమావేశం జరుగుతోంది. మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల సీఎంలు, హోం మంత్రులు, సీఎస్‌లు, డీజీపీలు, కేంద్ర మంత్రులు, పలు కీలక శాఖల కార్యదర్శులు, కేంద్ర సాయుధ బలగాల, ఇంటెలిజెన్స్ ఉన్నతాధికారులు సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హాజరవగా.. ఆంధ్రప్రదేశ్ నుంచి హోంమంత్రి అనిత హాజరయ్యారు. 2026 మార్చి నాటికి నక్సలిజం అంతం, అర్బన్ నక్సల్ అంశాలపై ప్రధానంగా చర్చ జరుగనుంది.

## వామపక్ష తీవ్రవాదంపై తుది సమరానికి సమయం ఆసన్నం



**న్యూఢిల్లీ:** నక్సల్స్ ప్రభావిత రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులతో ఇవాళ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రత్యేకంగా మీటింగ్ నిర్వహించారు. దేశంలో వామపక్ష తీవ్రవాదం చివరి దశలో ఉన్నట్లు ఆయన చెప్పారు. 2026 మార్చి నాటికి దేశం ఆ సమస్య నుంచి విముక్తి కానున్నట్లు ఆయన వెల్లడించారు. 8 రాష్ట్రాల ప్రతినిధులతో జరిగిన రివ్యూ మీటింగ్‌లో అమిత్ షా మాట్లాడుతూ.. గడిచిన 30 ఏళ్లలో తొలిసారి ఇండియాలో వామపక్ష తీవ్రవాద హింస వల్ల మరణించిన వారి సంఖ్య 100 కన్నా తక్కువకు పడిపోయిందన్నారు. ఇది పెద్ద అచీవ్మెంట్ అని పేర్కొన్నారు. గడిచిన పదేళ్లలో సుమారు 13000 మంది లెఫ్ట్‌వింగ్ తీవ్రవాదులు తమ ఆయుధాలను సరెండర్ చేసి, జనజీవన స్రవంతిలో కలిసినట్లు వెల్లడించారు. ఇంకా మావో యుద్ధం చేస్తున్న యువత తమ వద్ద ఉన్న ఆయుధాలను సరెండర్ చేయాలని షా అప్పీల్ చేశారు. కేంద్రం అందిస్తున్న పునరావాస పథకాల ద్వారా లబ్ధిపొందాలని ఆయన కోరారు. నక్సల్స్ హింస ఎన్నటికీ, ఎప్పటికీ ఎవరికీ సాయం చేయదన్నారు. ప్రస్తుతం 80 శాతం నక్సల్స్ కేడర్ చత్తీస్‌ఘడ్‌లో మాత్రమే ఉన్నదని, వామపక్ష తీవ్రవాదంపై తుది సమరం చేపట్టే దశ ఆసన్నమైనట్లు ఆయన వెల్లడించారు.

## బొగ్గు గనిలో భారీ పేలుడు



**బీర్భూమ్:** పశ్చిమబెంగాల్‌లోని బీరూమ్ జిల్లాలో సోమవారం ఓ బొగ్గుగనిలో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఏడుగురు కార్మికులు చనిపోగా, పలువురు గాయపడ్డారు. వీరిలో కొందరి పరిస్థితి ప్రమాదకరంగా ఉంది. క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలించారు. గంగారామ్‌చక్ మైనింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన గనిలో బొగ్గు వెలికి తీసేందుకు బాంబులు పెడుతుండగా ఈ పేలుడు సంభవించినట్టు తెలుస్తోంది. పేలుడు శబ్దంతో పరుగులు కార్మికులు పరుగులు తీశారు. ప్రమాదం విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని సహాయక కార్యక్రమాలు చేపట్టారు. అక్కడే చిక్కుకున్న పలువురు కార్మికులను సురక్షితంగా బయటకు తరలించారు. పేలుడు ధాటికి బొగ్గు గని సమీపంలోని పార్కింగ్ వాహనాలు సైతం ధ్వంసమయ్యాయి. స్థానిక బీజేపీ ఎమ్మెల్యే సైతం సహాయక కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. ఇంతవరకూ 3 మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని, సహాయక కార్యక్రమాలు కొనసాగుతున్నాయని సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు.

# ప్రతీ ఒక్కరు బీసీ సంక్షేమ గౌరవాన్ని కాపాడాలి

**హైదరాబాద్ :** నగరంలోని బంజారాహిల్స్ కొమురంభీమ్ భవన్‌లో తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ విస్తృత స్థాయి అధికారుల సమీక్షా సమావేశం సోమవారం ఉదయం ప్రారంభమైంది. ఈ సమావేశానికి రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందరరేగా గురుకులాల పరిస్థితి పై ఆరా తీశారు. క్షేత్ర స్థాయిలో హాస్టల్స్, గురుకులాలు ఎదుర్కుంటున్న సమస్యలపై మంత్రి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. కింది స్థాయి నుంచి పై వరకు ఉన్న అధికారులు బీసీ సంక్షేమ శాఖ గౌరవాన్ని కాపాడాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేత ృత్వంలోని ప్రజా పాలనలో విద్యకు ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తుందని స్పష్టం చేశారు. ఇప్పటికే పాఠశాలలో 1100 కోట్లతో 25 వేల స్కూల్‌లకు మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. గత 10 సంవత్సరాలుగా బదిలీలు, ప్రమోషన్లు లేక ఇబ్బందులు పడుతున్న ఉపాధ్యాయ లోకానికి 19 వేల ప్రమోషన్లు ,35 వేల బదిలీలు చేపట్టామని తెలిపారు. ప్రతి స్కూల్‌కు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని.. డ్రింకింగ్ వాటర్ సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. శానిటేషన్‌కు ప్రత్యేక నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. గత దశాబ్ద కాలంగా నిరుత్సాహంలో ఉన్న మోడల్ స్కూల్ టీచర్లకు కూడా బదిలీలు చేపట్టామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ స్కూల్‌లో 9 వేల



నియామకాలు చేపట్టామని.. కొత్తగా నియామకాలు అయిన వారిని కూడా ఎలాంటి పైరో లేకుండా బదిలీలకు అవకాశం ఇవ్వడం లేదని వెల్లడించారు. నిన్ననే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ భవనాల నమూనా విడుదల చేశారన్నారు. ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఉన్న మాదిరి వసతి సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. ఈ నెల 11న శంఖుస్థాపన చేసుకుంటున్నామని.. ఈ సంవత్సరానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ భవనాలకు రూ.5 వేల కోట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. గురుకుల పాఠశాలలకు రావడానికి పెద్ద ఎత్తున ఆసక్తి చూపుతున్నారన్నారు. గురుకులల్లో స్పోర్ట్స్ , కల్చరల్ యాక్టివిటీస్ పెంచాలని సూచించారు. అధికారుల పనితీరు మెరుగుపడాలన్నారు. రాష్ట్రంలో గురుకులాల్లో 98 శాతం ఉత్తీర?త శాతం నమోదైందన్నారు. 326 గురుకుల పాఠశాలలో 21 మాత్రమే సొంత భవనాలు ఉన్నాయన్నారు. మిగిలినవి అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని చెప్పారు. దసరాలోపు వాటి 50 శాతం అద్దెలు చెల్లిస్తామని.. వెంటనే మౌలిక సదుపాయాలు కల్పించేలా యాజమానులతో మాట్లాడాలని అధికారులకు సూచించారు. గురుకులాల్లో చెత్త, గడ్డి లేకుండా ఉండడానికి ఉపాధి హామీ ద్వారా శు భ్రపరచాలని కలెక్టర్‌లకు ఆదేశాలు ఇచ్చామన్నారు. "క్షేత్ర స్థాయిలో మీరు ఎదుర్కుంటున్న సమస్యలు మా ద ృష్టికి తీసుకురావాలి. అధ్యాపకులు నిరంతరం శ్రమిస్తున్నారన్న పేరు తెచ్చుకోవాలి.. ఈనెల 9 వ తేదిన డీఎస్సీ ద్వారా ఎంపికైన వారికి నియామక పత్రాలు ఇస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, కమిషనర్ బాల మాయాదేవి, గురుకుల సెక్రటరీ సైదులు, ఎంబీసీ కార్పోరేషన్ ఎండీ అలోక్ కుమార్, బీసీ కార్పొరేషన్ ఎండీ మల్లయ్య బట్టు, అడిషనల్ డెరెక్టర్ చంద్ర శేఖర్, జాయింట్ డైరెక్టర్ సంధ్య, నాయి బ్రాహ్మణ ఎండీ ఇందిరా ,బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి , డిబిసిడివొస్, ఏడిబిసిడివొస్, ఆర్సివోస్, డిసివోస్, ప్రిన్సిపల్స్ , హాస్టల్ వార్డెన్లు పాల్గొన్నారు.

# మూసీ నదిలోకి మురికి పోనియ్యం

-మొదటిపేజీ తరువాయి

డీపీఆర్‌ను రూపొందించినట్లు తెలిపారు. సదరు డీపీఆర్‌ను కేంద్ర మంత్రికి సీఎం అందజేశారు.ప్రపంచ స్థాయిలో హైదరాబాద్ ప్రజల జీవన ప్రమాణాలు ఉండాలనే లక్ష్యంతో నగరంతో పాటు సమీప మునిసిపాలిటీలలో 100 శాతం ద్రవరూప వ్యర్థాలను శుద్ధి చేయాలని తమ ప్రభుత్వం సంకల్పించిందని చెప్పారు. హైదరాబాద్‌లో మురుగు శుద్ధి వ్యవస్థ పురాతనమైనదని, ప్రస్తుత అవసరాలకు తగినట్లుగా లేదని తెలిపారు. సమీప పురపాలక సంఘాల్లోనూ సరైన మురుగు నీటి పారుదల వ్యవస్థ లేదని చెప్పారు. హైదరాబాద్‌లో మూసీ నది 55 కిలోమీటర్ల మేర ప్రవహిస్తోందని, దానికి ఇరువైపులా కలిపి 110 కిలోమీటర్ల మేర నగరంలోని మురుగు అంతా మూసీలోనే చేరుతోందని వివరించారు. ఈ మురుగు మూసీలో చేరకుండా ఉండేందుకు ట్రంక్ సీవర్స్ మెయిన్స్, లార్జ్ సైజ్ బాక్స్ డ్రెయిన్స్, కొత్త సీవరేజీ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల నిర్మాణానికి రూ.4 వేల కోట్లతో డీపీఆర్‌ను రూపొందించినట్లు చెప్పారు. డీపీఆర్‌ను ఆమోదించాలని, పనుల అనుమతికి చొరవ చూపాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు.

**మెట్రో రెండో దశకు సహకరించండి**

హైదరాబాద్ మెట్రో రెండో దశలో భాగంగా ఐదు కారిడార్లలో 76.4 కిలోమీటర్ల మేర డీపీఆర్‌లు పూర్తయినట్లు ఖట్టర్‌కు రేవంత్ వివరించారు. ఈ కారిడార్ల నిర్మాణానికి రూ.24,269 వ్యయం అవుతుందని అంచనా వేశామని, కేంద్రం సగం భరించాలని కోరారు. త్వరలోనే డీపీఆర్‌ను సమర్పిస్తామని చెప్పారు. ప్రాజెక్టు త్వరగా కార్యరూపం దాల్చేందుకు సహకరించాలని కోరారు.

**వరద సాయం చేయండి**

ఇటీవల భారీ వర్షాల వల్ల తెలంగాణకు జరిగిన నష్టాన్ని పూరించేందుకు రూ.5438 కోట్లు విడుదల చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కోరారు. ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 8 వరకు భారీ వర్షాల వల్ల తెలంగాణలో జరిగిన నష్టాన్ని అమిత్‌షాకు వివరించారు. 4.15 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని, రహదారులు, కల్వర్టులు, చెరువులు, కాలువలు దెబ్బ తిన్నాయని, లక్షకు



పైగా పశువులు, ఇతర మూగ జీవాలు మృతి చెందాయని తెలిపారు. కేంద్ర బృందం ఇప్పటికే నష్టపరిహారాన్ని అంచనా వేసిందని, తక్షణం రూ.5438 కోట్లు విడుదల చేస్తే మౌలిక వసతుల పునరుద్ధరణ, మరమ్మతుల పనులు చేపడతామని తెలిపారు. ఎస్‌డీఆర్ఎఫ్ కింద విడుదల చేసిన రూ.416.80 కోట్ల నిధులకూ, పునరుద్ధరణ, మరమ్మతు పనులకు విడుదల చేసే నిధులకూ ముడి పెట్టవద్దని విజ్ఞప్తి చేశారు.

వామపక్ష తీవ్రవాద ప్రభావిత జిల్లాల్లో అదిలాబాద్, మంచిర్యాల, కుమ్రం భీమ్ అసిఫాబాద్ జిల్లాలను తిరిగి చేర్చాలని రేవంత్‌రెడ్డి అమిత్ షాను కోరారు. గతంలో ఈ జిల్లాలను నక్సల్స్ పీడిత జిల్లాల్లోంచి తొలగించిన విషయాన్ని గుర్తు చేశారు. మహారాష్ట్ర, ఛత్తీసగఢ్‌లు తెలంగాణ సరిహద్దుల్లో ఉన్నాయని, ఈ రాష్ట్రాల నుంచి మావోయిస్టులు తెలంగాణలో కార్యక్రమాలను విస్తరించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా చర్ల మండలం, కొండవాయి, ములుగు జిల్లా వెంకటాపురం మండలం, అలుబాక గ్రామాల్లో సీఆర్‌పీఎఫ్, జేటీఎఫ్ క్యాంపులు ఏర్పాటు చేయాలని కోరారు. స్పెషల్ పోలీస్ ఆఫీసర్స్‌కు చెల్లించాల్సిన నిధుల్లో కేంద్రం వాటా 60 శాతం నాలుగేళ్ల నుంచి పెండింగ్‌లో ఉందని, రూ.18.31 కోట్లు విడుదల చేయాల్సి ఉందని రేవంత్‌రెడ్డి తెలిపారు. 1065 మందిని స్పెషల్ పోలీస్ ఆఫీసర్స్‌లో చేర్చుకోవడానికి నిబంధనలు సడలించాలని కోరారు. ములుగు జిల్లా పేరూరు, ములుగు, కన్నాయిగూడెం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల, మహాముత్తారం, కాటారం పోలీస్ స్టేషన్లను బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

కొత్తగా నియమితులైన పోలీసు సిబ్బందికి గ్రేహౌండ్స్ ద్వారా తీవ్రవాద వ్యతిరేక వ్యూహాల్లో శిక్షణ ఇప్పిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. 2024-25 సంవత్సరంలో ఈ శిక్షణకు రూ.25.59 కోట్ల అదనపు బడ్జెట్ అవసరమని, ఆ మొత్తాన్ని విడుదల చేయాలని కేంద్ర హోంమంత్రికి విజ్ఞప్తి చేశారు. పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర విభజనల సమస్యల పరిష్కారానికి సహకరించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. షెడ్యూలు 9 లోని ప్రభుత్వ భవనాలు, కార్పొరేషన్ల పంపిణీకి, షెడ్యూలు 10లోని సంస్థలకు సంబంధించిన వివాదాలను సామరస్య పూర్వకంగా పరిష్కరించేందుకు తోడ్పడాలని కోరారు. పునర్విభజన చట్టంలో ప్రస్తావించని ఆస్తులు, సంస్థలు తమవేని ఏపీ చెప్పుకుంటోందని, ఈ విషయంలో తెలంగాణకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి అదనగా 29 ఐపీఎస్ పోస్టులు కేటాయించాలని అడిగారు. విభజన సమయంలో కేవలం 76 మంది ఐపీఎసలను కేటాయించారని గుర్తు చేశారు. ఐపీఎస్ కేడర్ సమీక్షను వెంటనే చేపట్టాలని అడిగారు. రెండు సమావేశాల్లో సీఎస్ శాంతకుమారి, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, డీజీపీ జితేందర్, ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్‌రెడ్డి, నల్గొండ ఎంపీ రఘువీర్‌రెడ్డి, మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి పాల్గొన్నారు.

**రేవంత్‌తో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి భేటీ**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సోమవారం ఢిల్లీలో సమావేశమయ్యారు. జీవో 111 కింద గ్రామాలను సుస్థిర అభివృద్ధి జోన్‌గా ప్రకటించాలని, పరిశ్రమలను ప్రోత్సహించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం స్వాధీన పరుచుకున్న సీతంపూర్ ఆలయ భూముల గురించి, కాళేశ్వరం గురించి కూడా చర్చించినట్లు కొండా తెలిపారు.

# ప్రజా అజెండా తప్పా.. వ్యక్తిగత అజెండా లేదు

-మొదటిపేజీ తరువాయి

ప్రయత్నమని చెప్పారు. అలాగే నగరానికి మూసి నది మణిహారంగా మార్చాలన్నదే తమ లక్ష్యమని ఆయన తెలిపారు. నగరంలో చాలా చెరువులు, పార్కులు, కబ్జాకు గురయ్యాయన్నారు. ప్రజలకు మేలు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. మూసీ సుందరీకరణ కోసం గతంలో చాలా ప్రయత్నాలు జరిగాయని ఈ సందరరేగా ఆయన గుర్తు చేశారు. హైదరాబాద్ పరిరక్షణే తమ లక్ష్యమని, హైడ్రాపై తప్పుడు ప్రచారాలు మానుకోవాలని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ప్రజలకు మేలు చేయాలని పాటుపడుతుంటే, అసత్య ప్రచారాలేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ అంటేనే కొండలు, గుట్టలు, చెరువులు, పార్కులు అని అభివరి?ంచారు. అనేక చెరువులు, పార్కులు కబ్జాలకు గురయ్యాయని భట్టి విక్రమార్క వివరించారు. నగరంలో చిన్న వర్షానికే ఇళ్లలోకి నీళ్లు వస్తున్నాయని తెలిపారు.

మూసీ ప్రక్షాళన సమాజ శ్రేయస్సు కోసమేనని, మూసీని మణిహారంలా మార్చాలన్నదే తమ ఉద్దేశమని అన్నారు. మెరుగైన హైదరాబాద్ నగరాన్ని భవిష్యత్ తరాలకు అందించాలన్నదే తమ అభిమతమని, ఇందులో ప్రజా అజెండా తప్ప వ్యక్తిగత అజెండా లేదని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మూసీ బాధితులను తప్పకుండా ఆదుకుంటామని, తొలగించిన ఇళ్లకు బదులు మరో చోట ఇళ్లు ఇచ్చే బాధ్యత తమదేనని ఉదాటించారు.కొన్నేళ్లుగా కబ్జాలతో హైదరాబాద్‌లో చెరువులు మాయమైనాయన్నారు. చెరువుల అక్రమణతో ప్రజలకు పెను ప్రమాదం పొంచి ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తమది ప్రజా ప్రభుత్వమని ఆయన స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమమే తమ లక్ష్యమన్నారు. ప్రజా అజెండా తప్పా.. వ్యక్తిగత అజెండా అనేది తమకు లేదని ఆయన పేర్కొన్నారు. తమ పార్టీలో ఎవరికీ వ్యక్తిగత



అజెండాలు అనేవే లేవని ఈ సందరరేగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

హైదారబాద్ నగరంలోనే కాదు.. మూసి నది పరివాహక ప్రాంతంలో అక్రమణలను సైతం రేవంత్ రెడ్డి సర్కార్ తొలగిస్తుంది. ఆ క్రమంలో పేదలు, మధ్యతరగతి వారి నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుంది. ఈ నేపథ్యంలో విపక్షాలు సైతం స్పందించాయి. అందులోభాగంగా రేవంత్ రెడ్డి సర్కార్‌పై విమర్శలు గుప్పిస్తున్నాయి. ఇక ఇదే అంశంపై మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ సైతం స్పందించారు. అందులోభాగంగా రేవంత్ రెడ్డికి ఆదివారం ఎంపీ ఈటల బహిరంగ లేఖ రాశారు.

ఈ లేఖలో హైడ్రా పేరుతో రేవంత్ సర్కార్ దూకుడు మీద వెళ్తుందంటూ ఎంపీ ఈటల ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఇక బీజేపీ నేత, కేంద్ర మంత్రి బండి సంజయ్ సైతం హైడ్రాపై కీలక ఆరోపణలు చేశారు. మరో విపక్షం బీఆర్ఎస్ నేతలు అయితే.. హైడ్రా తీసుకుంటున్న నిర్ణయాలపై మండిపడుతున్నారు. అలాంటి వేళ.. డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కపై విధంగా స్పందించారు.

**సింగరేణి కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది**

సింగరేణి తెలంగాణ రాష్ట్రానికే తలమానికమైన సంస్థ. సింగరేణిపై ఆధారపడి ఎన్నో వేల కుటుంబాలు జీవిస్తు న్నాయి. సింగరేణి కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సోమవారం ప్రజాభవన్‌లో సింగరేణి కార్మికులకు దసరా బోనస్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందరరేగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. 2023-24 ఏడాదిలో సింగరేణి లాభం రూ.4,701 కోట్లు నమోదయ్యింది. సింగరేణి కార్మికులకు సంతోషంగా బోనస్ ప్రకటిస్తున్నాన్నారు. సింగరేణి కార్మికులకు రూ.796 కోట్లు బోనస్‌గా ప్రకటించాం. ఒక్కో కార్మికుడికి సగటున రూ.1.90 లక్షలు బోనస్ వస్తుంది. సింగరేణిలో శాశ్వత ఉద్యోగులు 41,837. సింగరేణిలో ఒప్పంద ఉద్యోగులకు కూడా బోనస్ ఇవ్వాలని నిర?యించినట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తరపున సింగరేణి కార్మికులకు అవసరమైన అన్ని సదుపాయాలను ఏర్పాటుచేస్తామని ఆయన తెలిపారు.

## ప్రైవేటీకరణ వైపే ఆర్టీసీ అడుగులు?

-మొదటిపేజీ తరువాయి

1,431 మాత్రమే ఉండగా, ఇప్పుడవి 2,750కి పెరగడం ఆందోళనకర పరిణామమని కార్మికులు చెప్తున్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత స్రాప్ బస్సుల స్థానంలో కొత్తవి తెచ్చారు కానీ, అదనపు బస్సులను తేలేదని ఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకం బస్సులైన పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులను ప్రవేశపెట్టకుండా యాజమాన్యం ఈవీ బస్సుల పేరిట ప్రైవేట్ ఆపరేటర్లకు అవకాశం కల్పిస్తూ సూపర్‌లగ్జరీ బస్సులను ప్రవేశపెడుతున్నదని కార్మికులు ఆరోపిస్తున్నారు. ఆర్టీసీ యాజమాన్యం ఎలక్ట్రిక్ బస్సుల పేరిట చేస్తున్న హంగామా చూస్తుంటే, సంస్థకు పొగబెట్టేలా ఉన్నదని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఆర్టీసీలో దశలవారీగా 2,400 ఈవీ బస్సులు రానున్నాయని, వీటిని అన్ని జిల్లాల్లోనూ ప్రవేశపెట్టనున్నట్టు కరీంనగర్ వేదికగా మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ప్రకటించారు. అయితే, వాటిని ప్రైవేటు ఆపరేటర్ల ద్వారానే ప్రవేశపెడతారని సమాచారం. జీహెచ్ఎంసీ పరిధిలోనే 800 ఈవీ బస్సులు వస్తున్నాయి. జిల్లాల్లో కూడా 200 బస్సులు తీసుకొస్తున్నారు. ఈవీ బస్సుల కాంట్రాక్టు విధానం బయటకు చెప్పడం లేదని, యాజమాన్యం దృష్టి ప్రైవేటీకరణ వైపే సాగుతున్నదని కార్మికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఆర్టీసీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామన్న కాంగ్రెస్ ఎన్నికల హామీ ఇంకా నెరవేరలేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

**వెయ్యి బస్సులు ఇన్.. 4వేల మంది ఔట్**

ఆర్టీసీ నిబంధనల మేరకు ఒక బస్సుకు ఆరుగురు కార్మికులు సేవలు అందించాలి. ప్రైవేట్ బస్సులు పెరిగితే క్రమంగా ఆర్టీసీ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని కార్మికులు చెప్తున్నారు. వెయ్యి బస్సులు ప్రైవేట్ ఆపరేటర్ల ద్వారా వస్తున్నాయంటే, రెండు వేల మంది డ్రైవర్లు, వెయ్యి మంది శ్రామిక్‌లు, మరో వెయ్యి మంది హెల్పర్లను ఆర్టీసీ కోల్పోయినట్టేనని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.


## టీడీపీలోకి తీగల కృష్ణారెడ్డి?

-మొదటిపేజీ తరువాయి

కొనసాగుతున్న విషయం తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం చంద్రబాబు ఏపీకి ముఖ్యమంత్రి కావడం మాకు సంతోషాన్ని ఇచ్చింది. మళ్లీ ఎన్టీ రామారావు పాలన రావాలి. హైదరాబాద్ నగరం చంద్రబాబు వల్లే అభివ ృద్ధి చెందింది. సైబరాబాద్ సిటీని తీసుకొచ్చింది చంద్రబాబే అని తెలిపారు. నన్ను మేయర్‌గా చేశారు. తెలంగాణలో టీడీపీకి పూర్వ వైభవం తీసుకొస్తాం. చాలా మంది తెలుగు దేశం అభిమానులు ఉన్నారు. అందరిని ఏకతాటిపైకి తీసుకొస్తాను. త్వరలోనే చంద్రబాబు మళ్లీ కలుద్దామని చెప్పారని తీగల కృష్ణారెడ్డి పేర్కొన్నారు. తీగల కృష్ణారెడ్డి వెంట మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డి కూడా ఉన్నారు ఎన్టీఆర్‌తో తన రాజకీయ ప్రస్థానం మొదలైందని గుర్తు చేసిన ఆయన... హైదరాబాద్ అభివృద్ధి చేసింది వందకు వందశాతం చంద్రబాబేనని అన్నారు. తెలంగాణలో టీడీపీ పాలన మళ్లీ రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇక చంద్రబాబును కలిసిన మల్లారెడ్డి తన మనవరాలు శ్రేయరెడ్డి పెళ్లికి సీఎంను ఆహ్వానించారు. గతంలో మల్లారెడ్డి, మాధవరం క ృష్ణారావు, తీగల కృష్ణారెడ్డి టీడీపీలో పనిచేసిన విషయం తెలిసిందే. కానీ, ఆ తర్వాత జరిగిన పరిణామాలతో టీడీపీని వీడారు. మల్లారెడ్డి మనవరాలు పెళ్లి కారణంగా చాలా కాలం తర్వాత మళ్లీ ఇప్పుడు టీడీపీ అధినేతను కలిశారు.

## రాష్ట్రానికి వచ్చే ఆదాయం పడిపోయింది

-మొదటిపేజీ తరువాయి



పంపి భయాన్ని స ృష్టించాడు. తీరా చూస్తే, రాష్ట్రానికి వచ్చే ఆదాయం పడిపోయిందని కేటీఆర్ పేర్కొన్నారు. హైడ్రా హైరానాతో 2 నెలల్లో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పడిపోయింది. రిజిస్ట్రేషన్లు పడిపోయాయి. ఆదాయం తగ్గిపోయింది. అయ్యా.. నువ్వు కొత్తగా ఆదాయం స ృష్టించుడు లేకుండా పాయే. కానీ, ఉన్నది ఊడగొడుతున్నవ్. ఎవరి ప్రయోజనాల కోసం పనిచేస్తున్నావో అర్థమైతుందా? నీ ఫోర్ బ్రదర్ సిటీపై ఫోకస్ చేసి, అక్కడ క ృత్రిమ రియల్ బూమ్ కోసం ఆలోచిస్తున్నట్లున్నవ్ సామాన్యులు కొనుగోలు, అమ్మకం లేనిది బూమ్ ఎట్లా వస్తది? ఆదాయం ఎట్లా పెరుగుతది. ఏం చేద్దాం అనుకుంటున్నవ్ స్వామి తెలంగాణను! అని రేవంత్ రెడ్డిని కేటీఆర్ నిలదీశారు.

**మింగ మెతుకు లేదు.. కానీ మీసాలకు మాత్రం సంపెంగ నూనె కావాలట.. రేవంత్‌పై కేటీఆర్ తీవ్ర విమర్శలు**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పది నెలలు అవుతున్నా.. ఒక్క సంక్షేమ, అభివ ృద్ధి పథకం అమలుకు నోచుకోలేదు. రేవంత్ రెడ్డి పరిపాలన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైంది. ఏ ఒక్క వర్గానికి కూడా ఇప్పటి వరకు ఒక్క సంక్షేమ పథకం అందలేదు. ఈ క్రమంలో రేవంత్ సర్కార్‌పై రాష్ట్ర ప్రజానీకం తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో రేవంత్ సర్కార్ పరిపాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. మింగ మెతుకు లేదు.. కానీ మీసాలకు మాత్రం సంపెంగ నూనె కావాలె అన్నట్టునది రేవంత్ వైఖరి అని కేటీఆర్ విమర్శించారు. తెల్లారి లేస్తే బీద అరుపులు. రాష్ట్రం అప్పులపాలైంది అని, డబ్బులు లేవని. మరొకవైపు మూసీ పేరిట ఈ లక్ష యాభై వేల కోట్ల సోకులు, ఆరాటం ఎవరికోసం? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ సందరరేగా రేవంత్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కేటీఆర్ మరోసారి గుర్తు చేశారు.

## పాలిటిక్స్‌లో పవన్ ఫుట్‌బాల్ లాంటివారు

**ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై సినీ నటుడు ప్రకాశ్ రాజ్ మరోసారి సెటైర్లు**



**హైదరాబాద్ :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై ప్రముఖ సినీ నటుడు ప్రకాశ్ రాజ్ మరోసారి సెటైర్లు వేశారు. పాలిటిక్స్‌లో పవన్ ఫుట్‌బాల్ లాంటివారని అన్నారు. తిరుమల లడ్డూ కల్తీ వివాదం నేపథ్యంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు ప్రముఖ సినీ నటుడు ప్రకాశ్ రాజ్ కు మధ్య సోషల్ మీడియా వేదికగా మొదలైన వార్ ఇప్పటికీ కొనసాగుతోంది. సనాతన ధర్మంపై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను ప్రకాష్ రాజ్ తప్పు పడుతూ వరుస ట్వీట్లు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే పవన్‌పై ప్రకాశ్ రాజ్ మరోసారి సెటైర్లు వేశారు. పాలిటిక్స్‌లో పవన్ ఫుట్‌బాల్ లాంటివారని అన్నారు. ఈ మేరకు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.'పాలిటిక్స్‌లో పవన్ కల్యాణ్ ఫుట్‌బాల్ లాంటివారు. ఆయనను ఎవరైనా ఉపయోగించుకుంటారు. పవన్ చెబుతున్నట్లు సనాతన ధర్మం, హిందూ మతం ప్రమాదంలో లేవు. కేవలం బీజేపీ మాత్రమే ఇబ్బందుల్లో ఉంది' అని అన్నారు. పవన్ కల్యాణ్ నటుడిగా వివిధ చిత్రాల్లో వేర్వేరు పాత్రలు పోషిస్తారన్నారు. పాలిటిక్స్ అలా కాదని, ఓ స్థిరమైన ఆలోచన ఉంటే బాగుంటుందని హితవు పలికారు.అంతకుముందు.. ఎంజీఆర్‌పై పవన్ ట్వీట్ చేసిన విషయం తెలిసిందే. దానికి స్పందించిన ప్రకాశ్ రాజ్.. ఉన్నట్టుండీ ఎంజీఆర్‌పై ఎందుకింత ప్రేమో అంటూ సెటైర్ వేశారు. 'ఉన్నట్టుండి ఎంజీఆర్‌పై ఎందికింత ప్రేమో.. పైనుంచి ఆదేశాలు అందాయా.. జస్ట్ ఆస్కింగ్' అంటూ ట్వీట్ పెట్టిన విషయం తెలిసిందే.

# 'హైడ్రా' చట్ట బద్ధతపై ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ హర్షం

**రేవంత్ సర్కార్ కు కౌన్సిల్ పూర్తి సంఘీభావం.**
**మూసినది వెంబడి స్కూల్ పిల్లల ఆట స్థలాలు కేటాయించాలి.**
**హైడ్రా పై రాజకీయ ప్రేరేపిత అడ్డంకులు సృష్టించవద్దు.**
**పర్యావరణాన్ని కాపాడుకోవడంప్రతిఒక్కరి బాధ్యత.**
**రాజకీయ పార్టీలు -ప్రజలకు ఎన్విరాన్మెంట్...కౌన్సిల్ విజ్ఞప్తి.**

**హైదరాబాద్ , శుభ తెలంగాణ :** చెరువులు, ప్రభుత్వ ఆస్తుల రక్షణ కోసం "హైడ్రా" ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయడం, దానికి చట్ట బద్ధత కోసం తీసుకొచ్చిన ఆర్డినేన్స్ ను గవర్నర్ ఏమోదిం చడంపై "ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్" హర్షం వ్యక్తం చేసింది. గవర్నర్ లేవనెత్తిన పలు అనుమానాలను నివృత్తి చేసి ఆర్డినేన్స్ ఆమోదం నేపథ్యంలో కౌన్సిల్ అధ్యక్షులు ఎస్సీహెచ్ రంగయ్య ఆదివారం బాగ్ లింగంపల్లిలో విలేకరులతో మాట్లాడారు. దశాబ్దాలుగా పర్యావరణ ఉద్యమకారులు, ప్రేమికులు ఆశించిన చెరువుల సంరక్షణకు రేవంత్ రెడ్డి సర్కార్ హైడ్రా తీసుకురావడం అత్యంత సంతోషకరమన్నారు. మానవ జీవనాన్ని నిర్దేశించే ప్రకృతి చెరువుల దురాక్రమణతో మనుగడ కోల్పోయే ప్రమాదం నెలకొందన్నారు. దశాబ్దాలుగా జరిగిన ప్రకృతి హననాన్ని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా ద్వారా ఆపే ప్రయత్నం చేస్తుంటే కొందరు రాజకీయ ప్రేరేపితులు



అడ్డుకోవడం బాధాకరమన్నారు. చెరువులు కాపాడు కోవాల్సిన బాధ్యత ఒక్క అధికార పార్టీది మాత్రమే కాదన్నారు. రాజకీయ పార్టీలు రాజకీయ లబ్ధికోసం హైడ్రా ను అడ్డుకోవద్దని, హైడ్రా కూల్చివేతల కారణంగా నిజమైన పేదలు, బాధితులు ఉంటే వారికోసం ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని రంగయ్య హితవుపలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్క మూసీ నిర్వాసిత కుటుంబానికి కూడా ఇబ్బంది రానీయమన్న హామీ ని పార్టీలు, హైడ్రా వ్యతిరేకులు గుర్తించాలన్నారు. హైదరాబాద్ మహా నగర కళ్యాణం కోసం అందివచ్చిన హైడ్రా రానున్న కాలంలో పర్యావరణ పరిరక్షణలో కీలకం కానుందని ఆయన పేర్కొన్నారు. మూసీ సుందరీకరణ, చెరువుల ప్రక్షాళన మహానగరాన్ని కాలుష్యానికి దూరంగా ప్రపంచ నగర వరుసలో తొలి స్థానంలో నిలబెట్టే అవకాశాన్ని హైడ్రా వ్యతిరేకులు మరువవద్దని పేర్కొన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా వ్యవస్థ మనుగడ కోసం రేవంత్ రెడ్డి సర్కార్ తీసుకున్న ఈ "హైడ్రా" వ్యవస్థ ఒక అద్భుతంగా కౌన్సిల్ అధ్యక్షులు అభివర్ణించారు. కొందరి వ్యాపారం కోసం జరుగుతున్న పర్యావరణాన్ని నాశనాన్ని ఇక నైనా ఆపక పోతే భావితరాలు క్షమించవని, ఆ భావితరాల్లో మన వారసులు కూడా ఉంటా రన్న నిజాన్ని మరువవద్దని ఏ ఒక్కరూ మరువరాదని కోరారు. అంతేగాకుండా ప్రభుత్వం మూసీ నది సుందరీకరణలో మూసి ఒడ్డున నగర విద్యార్థులకు కావలసిన ఆటస్థలాలు, సామాన్య జనం సేద తీరేందుకు అవసరమైన పార్కులు తగిన స్థాయిలో కేటాయింపు జరపాల్సిన అవసరాన్ని మరువకూడదని సర్కార్ కు ఈ సందర్భంగా రంగయ్య విజ్ఞప్తి చేశారు.

# అర్చకుడిపై దాడిని ఖండించిన ధార్మిక చాత్తాద శ్రీవైష్ణవ సమైఖ్యవేదిక

**వరంగల్, శుభ తెలంగాణ :** వరంగల్ నగరంలోని గిర్మాజీపేట గోవిందరాజస్వామి అర్చకుడు వరయోగుల మురళీకృష్ణ స్వామిపై జరిగిన దాడిని ధార్మిక చాత్తాద శ్రీవైష్ణవ సమైఖ్య వేదిక తీవ్రంగా ఖండించింది. కొందరు రాజకీయనాయకులు కొంతకాలంగా ఆలయభూములను అన్యాక్రాంతం చేసేందుకు అర్చకులపై దాడులకు తెగబడతున్నారని సమైఖ్యవేదిక ఆగ్రహం వ్యక్తం చేసింది. అనువంశికంగా వస్తున్న ఆలయాల్లో అర్చకులుగా వారే కొనసాగాలని పేర్కొంది. అర్చకుడిపై దాడిచేసిన కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్ చింతాకుల అనిల్ కుమార్, సునీల్ ల పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సమైఖ్యవేదిక డిమాండ్ చేసింది. దాడి జరిగిన ఘటనపై ధార్మిక చాత్తాద శ్రీవైష్ణవ సమైఖ్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు శ్రీ తోమాల కొండస్వామి ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరునగరి వెంకటరమణ, ఉపాధ్యక్షులు తిరుకోవెల కేశవ్ కుమార్, కోశాధికారి తోమాల వేణు తదితరులు పాల్గొని అర్చకుడు వరయోగుల మురళీకృష్ణస్వామిపై దాడిని ఖండించారు. ఆలయంలో అనాదిగా కొనసాగుతున్న సాంప్రదాయాన్ని మాత్రమే కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. నూతనంగా



కొంతమంది అర్చకులను నియమించి వారితోనే చేయించాలని చేస్తున్న కుట్రలను నిలిపివేయాలన్నారు. అనాదిగా దేవుడిని నమ్ముకుని నిత్యదీపారాధన చేస్తున్న అర్చకుల పొట్ట కొట్టొద్దన్నారు. రాష్ట్ర మంత్రి కొండా సురేఖగారి ఆదేశాలను సైతం బేఖాతరు చేయడం పట్ల సమైఖ్యవేదిక సభ్యులు మండిపడ్డారు. అర్చకుడిపై దాడి చేయడమంటే భగవంతునిపై దాడిచేయడమేనన్నారు. స్థానిక ఇంతేజార్ గంజ్ పోలీసులు సైతం అర్చకులు అందజేసిన ఫిర్యాదుపై స్పందించి సదరు నాయకుడిపై చర్యలు తీసుకోవా లన్నారు. కొంతకాలంగా తెలంగాణలోని అనువంశిక ఆలయాల్లో భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని, ఇందు కోసం ఆక్రమణదా రులు ఎంతటికైనా తెగిడిస్తున్నార న్నారు. ఇటువంటి వారిపై కఠినంగా చర్యలుతీసుకుంటేనే మరో చోట ఇలాంటి ఘటనలు జరగవని తెలిపారు. గోవిందరాజస్వామి ఆలయభూములను కూడా కాపాడాలని కోరారు.

**మంత్రి కొండాసురేఖ దృష్టికి....**

ఈ ఘటనపై ధార్మిక చాత్తాద శ్రీవైష్ణవ సమైఖ్య వేదిక రాష్ట్ర మంత్రి కొండా సురేఖగారిని కలిసి వినతిపత్రం ఇస్తామన్నారు. అదే విధంగా తెలంగాణలోని అన్ని దేవాలయాల్లో అర్చకులకు భద్రత కల్పించాలని కోరుతామని చెప్పారు. అనువంశికంగా వచ్చే ఆలయాలభూముల జోలికి వచ్చినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని దేవాదాయశాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖగారి దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు ధార్మిక చాత్తాద శ్రీవైష్ణవ సమైఖ్య వేదిక వెల్లడించింది.

## పరకాలలో నిషేధిత గుట్కాల అమ్మకాలు

**వరంగల్, శుభ తెలంగాణ :** ఇనుప కండరాలు ఉక్కు నరాలు కలిగిన యువత దేశానికి అవసరమని వివేకానందుడు చెప్పిన మాటలు స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుట్కాలను నిషేధించి యువతను సత్ప్రవర్తన కలిగిన వ్యక్తులుగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో చేపట్టిన చర్యలు క్షేత్రస్థాయిలో పనిచేయడం లేదన్న విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. పరకాల డివిజన్లో నిషేధిత గుట్కాలతో పాటు గంజాయి లాంటి మత్తు పదార్థాలు యువతను పీల్చుకుచేస్తున్నాయి. ఐనా ఇవేమీ పట్టనట్లు పోలీసులు మామూళ్ల మత్తులో తూలుతున్నారని ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఇటీవల కొందరు యువ కులు పరకాలను కేంద్రాన్ని చేసుకొని గంజాయి విక్రయా లు జరుపుతున్న యువకులను టాస్క్ పోర్ట్ పోలీసులు వలపన్ని పట్టుకొని కేసులు నమోదు చేసిన పరిస్థితులు ఉన్నాయి. ఇవేమీ పట్టించుకోని కొందరు వ్యాపారస్తులు పరకాల పట్టణంలో నిషేధిత గుట్కాలు అంబర్ ప్యాకెట్లు జంకు బంకు లేకుండా అమ్మడం జరుపడం పలువురుని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. పరకాల పట్టణంలోని కొందరు షాపుల యజమానులు తోరణాలు కట్టి అమ్మడం ఇక్కడ సర్వసా ధారణంగా మారిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పరకాల అంటేనే అక్రమ వ్యాపారాలకు అడ్డా అన్న నానుడి ప్రజల్లో వినిపిస్తుంది. అమ్మేవారు కొనేవారు ఎక్కువగా ఉండడంతో నిషేధిత గుట్కాల వ్యాపారం పరకాల పట్టణంలో మూడు పువ్వులు ఆరు కాయలు అన్న రీతిలో కొనసాగుతుందని ప్రజలు విమర్శిస్తున్నారు. పోలీసులు ఇతర విభాగాలకు చెందిన అధికారులు గుట్కాల నియంత్రణను పట్టించుకోకపోవ డంపై ప్రజల్లో పలు రకాలై పుకార్లు వినిపిస్తున్నాయి.

## పెద్దపల్లి వ్యాన్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఆరిఫ్

**పెద్దపల్లి :** పెద్దపల్లి వ్యాన్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా మొహమ్మద్ ఆరిఫ్ అలీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఎన్నికల్లో గౌరవ అధ్యక్షులుగా సయ్యద్ మస్రత్, ప్రధాన కార్యదర్శిగా ఠాకూర్ బాలాజీ సింగ్, ఉపాధ్యక్షులుగా అజయ్, జాయింట్ సెక్రటరీగా చంద్రబాబును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా ఎన్నికైన మొహమ్మద్ ఆరిఫ్ అలీ మాట్లాడుతూ వ్యాన్ ఓనర్స్ కు సమస్యల రాకుండా చర్యలు చేపట్టడంతో పాటు అసోసియేషన్ అభివృద్ధికి తోడ్పాడుతానని తెలిపారు. ఈ ఎన్నికల్లో గెలుపొందిన వారికి పలువురు పూలమాలలు వేసి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రామాల అభివృద్దె నా లక్ష్యం

**వోడితల ప్రణవ్ బాబు....**
**ప్రతి గ్రామానికి కాంగ్రెస్ సంక్షేమ పథకాలు**
**హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్..**

**జమ్మికుంట, శుభ తెలంగాణ :** హుజరాబాద్ నియోజకవర్గం లోని గ్రామాల అభివృద్ధి నా లక్ష్యమని, ప్రతి గ్రామానికి కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుం టానని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్, అన్నారు జమ్మికుంట మండలంలోని నాగారం గ్రామంలో గల ఆంజనేయ స్వామి కి మకర తోరణం సమర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలి కారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజ లు నిర్వహిం చగా వేద పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సెంటిమెంట్ గా ఇక్కడి ఆంజనేయస్వామి దర్శనము చేసుకొని ప్రచారం ప్రారంభించడం జరిగిందని, నాగారం గ్రామంలో గల



ఆంజనేయస్వామి చాలా పవర్ ఫుల్ దేవుడని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా పడటంతో, రైతులకు ఎలాంటి ఇబ్బందు లు కలగకుండా పంటలు బాగా పండాలని కోరుకుంటున్నా నని , అదేవిధంగా వావిలాల, నగురం, నాగారం, పాపక్క పల్లి గ్రామాలతో పాటు అన్ని గ్రామాలలో ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేదకు చేరేలా చేస్తానని హామీ ఇచ్చారు.

# అమెరికాలోని వర్జీనియా నగరంలో వైభవంగా దసరా, బతుకమ్మ వేడుకలు

**పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు**

అమెరికా వాషింగ్టన్ డీసీ లోని గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్, వాషింగ్టన్ డీసీ చాప్టర్ ఆధ్వర్యంలో దసరా, బతుకమ్మ వేడుకలు వైభవంగా జరిగాయి. వాషింగ్టన్ డీసీ పరిధి వర్జీనియాలోని అష్బర్న్ ఇండిపెండెన్స్ హై స్కూల్ ఆడిటోరియంలో నిర్వహించిన ఈ మెగా ఈవెంట్ కు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ సభ్యులతో కలిసి జ్యోతి ప్రజ్వాలన చేసి మంత్రి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన 7 వేలకు పైగా మంది ప్రవాసీయులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. మహిళలు, చిన్నారులు తీకొక్క పూలతో బతుకమ్మను పేర్చి ఆడి పాడారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..' అంటూ ఆడపడుచులు సామూహికంగా పాడుతూ, చప్పట్లు కొడుతూ కోలాటాలు, సాంప్రదాయ నృత్యాలు చేస్తూ.. లయబద్ధంగా కదులుతుంటే ఆడిటోరియం అంతటా సందడి నెలకొంది. వారిని అనుసరిస్తూ కుటుంబ సభ్యులు చప్పట్లు కొట్టారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు పోతురాజులు, హైదరాబాదీ బ్యాండ్ చేసిన సందడి అంతా ఇంతా కాదు. మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతితో పాటు తెలంగాణ సంస్కృతిని ప్రపంచం నలుమూలల ప్రతిబింబిం చేలా పండుగలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నా రు. తమ సంస్కృతి, సాంప్రదాయాలు మరువకూడదని, భావితరాలకు వారసత్వంగా అందించాలన్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో ఎన్ఆర్ఐ లు అందించిన సహాకారం మరువలేనిదని తెలిపారు. అనంతరం యూఎస్ గవర్నమెంట్ హౌస్ ఆఫ్ డెలిగేట్స్ అందరూ కలిసి గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ (ఉం) వాషింగ్టన్ డీసీ ఛాప్టర్ కు ప్రోక్లమేషన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్జీనియా డెలిగేట్ శ్రీనివాసన్ కన్నన్, అటార్నీ జనరల్ జేసన్ ఎస్. మియారెస్, లౌడన్ కౌంటీ సూపర్వైజర్ లౌరా సావినో, లౌడన్ కౌంటీ స్కూల్ బోర్డు డాక్టర్ సుమేరా రషీద్, డెమొక్రాట్ పార్టీ నేత శ్రీధర్ నాగిరెడ్డి, ఉం వాషింగ్టన్ డీసీ చాప్టర్ ప్రెసిడెంట్ మునుకుంట్ల తిరుమల్ రెడ్డి , చైర్మన్ కళావల విశ్వేశ్వర్, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ పడూరు శ్రీవన్ రెడ్డి , నేషనల్ ట్రెజరర్ ముద్దసాని సుధీర్, బోర్డ్ ఆఫ్ ట్రస్టీ నంది సమరేంద్ర, దేశినేని సంపత్, ఉం వనిత టీమ్ తెలకుంట్ల జయశ్రీ , ప్రత్యూష నారపరాజు, సేరిపల్లి రేఖ తదిరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికి వారు కృతజ్ఞతలు

## ఎస్ఎల్బీసీ కంప్లీట్ చేస్తా అన్న అల్లుడు లేడు కొడుకు లేడు తండ్రి లేడు

**మంత్రి కోమటిరెడ్డి**

**దేవరకొండ, శుభ తెలంగాణ :** దేవరకొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దేవరకొండ, నాగార్జున సాగర్ ఎమ్మెల్యేలు బాలు నాయక్, జయవీర్ రెడ్డి పాల్గొన్నారు. చైర్మన్గా జమున మాధవరెడ్డి, వైస్ చైర్మన్ గా సర్వయ్య, డైరెక్టర్లు, పాలక వర్గం ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ డిండి ప్రాజెక్టు నక్కలగండి ద్వారా అన్ని కాలువలకి నీళ్లు ఎలా పంపాలి అని ఎప్పుడూ ఆలోచించే వాళ్ళం మేము. రైతుల సమస్యలు పరిష్కరించే పదవే మార్కెట్ కమిటీ పదవి. రైతుల కోసమే ఎస్ఎల్బిసి నీ ప్రారంభించామని అన్నారు. 2013 ఎన్నికల్లో బలు నాయక్ నీ ఒడగొట్టడానికి కుర్చీ వేసుకుని ఎస్ఎల్బీసీ కంపిల్ట్ చేస్తా అని చెప్పి ఎవ్వరూ దిక్కు లేకుండా పోయారు. ఎస్ఎల్బీసీ కంప్లీట్ చేస్తా అన్న అల్లుడు లేడు కొడుకు లేడు తండ్రి అందరూ ఎటుపోయారో తెలియదు. నాలుగున్నర లక్షల ఎకరాలకు సాగు నీరు అందించడమే మా లక్షం. దుర్మార్గుడు కేసీఆర్ సొరంగాన్ని పండబెట్టే దేవుడు కేసీఆర్ నీ ఫాం హౌస్ లో పండ పెట్టిండు. మిషన్ భగీరథ ద్వారా ఇంటికి నల్ల అని చెప్పి డబ్బులు అన్ని వృధా చేశారు. ఎస్ఎల్బిసికి బదులు పనికి మాలిన కాలేశ్వరానికి డబ్బులు వృధా చేశారు. కేసీఆర్ జగదీష్ రెడ్డి హరీష్ రావు నల్గొండకు అన్యాయం చేశారు. .రైతుల కోసం 2 లక్షల రుణమాఫీ చేస్తా అని చెప్పాం చేశామని అన్నారు. హరీష్ రావు మి ప్రభుత్వం ఉన్నప్పుడు లక్ష రూపాయల రుణమాఫీ ప్రకటించి 15000.20000 వేసి మిత్తిలకే పోయినవి ఇంకా సిగ్గు లేకుండా మమ్మల్ని అంటుండు. దేవరకొండ నియోజకవర్గం లో 4000 ఇల్లు ఇస్తం. .వాళ్ళ లగా డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తా అని చెప్పి ఇవ్వకుండా ఉండము.ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి తీరుతాం. పది ఏళ్లు అధికారం ఇస్తే 7లక్షల కోట్లు అప్పుచేసి పోయిండు కానీ ఒక్క ఇల్లు కట్టింది లేదు. .మాది పనిచేసే ప్రభుత్వం.ప్రపంచం లో ఎక్కడా కుడా ఈలాంటి సొరంగం లేదు. నెలలో ఎస్టి ఎస్సీ బీసీ హాస్టల్ లు ఏర్పాటు చేస్తాం. కేసీఆర్ ఎక్కడా ఉండొ తిలిదు.అసంబ్లి రాదని అన్నారు. మూసి క్లీన్ చెయ్యొద్దు అంటున్నా హరీష్ రావు కేటీఆర్ ఫ్యామిలీతో పోయి నెల రోజులు మూసి పక్కన ఉందం. .అరె అండ్ బి శాఖ ద్వారా అన్ని గ్రామాల్లో రోడ్స్ వేయించుకోకపోతే నా పేరు వేకంట్ రెడ్డి నే కాదు. 10 ఏళ్ళకెల్లి జగదీష్ రెడ్డికి ఎస్ఎల్బీసీ ఉదయ సముద్రం తెలియదు మొహం కిందికి వేస్తే ఎత్తడం తెలియదు. .నల్గొండ జిల్లా అంటేనే కాంగ్రెస్ కంచు కోట మళ్ళీ ఎలక్షన్ లో ఎవ్వరినీ కూడా మళ్ళీ కాళ్ళు పెట్టనివ్వమని అన్నారు.

## క్షుద్ర పూజల కలకలం

**ఖమ్మం, శుభ తెలంగాణ :** ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలంలో క్షుద్ర పూజలు స్థానికులను కలవరపెడుతున్నాయి. గత రాత్రి ఆదివారం కావడంతో గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు చేసి, క్షుద్ర పూజలకు వినియోగించిన వస్తువులను ఒక మూటగా కట్టి మూడు రోడ్లు కలిసిన ప్రాంతంలో వేయడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు.సత్తుపల్లి నియోజకవర్గంలోనీ తుంబూరు, సదాశివపేట, భీమవరం మూడు గ్రామాలు, మూడు దారులు కలిచే ప్రాంతంలో ఈ క్షుద్ర పూజలు నిర్వహించిన సామాగ్రిని మూటగట్టి పెట్టడంతో.. ఆ ప్రాంతంలోని రైతులు తమ పొలాలకు వచ్చేందుకు భయపడుతున్నారు. ఈ ప్రాంతంలో నిత్యం క్షుద్ర పూజలు జరుగుతుండటంతో రైతులు పొలాలకు రావాలంటే భయపడుతున్నారు. అధికారులు ఈ ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఇలాంటి క్షుద్ర పూజలు జరగకుండా చూడాలని కోరుతున్నారు. ఇక్కడ విస్తుపోయే విషయం ఏమిటంటే... స్థానికంగా ఉన్న వారిని విషయం ఏమిటి అని అడిగితే... చెబితే తమ పైన ఎక్కడ ఇలాంటి క్షుద్ర పూజలు జరుగుతాయో అని భయాందోళనకు గురవడం కోస మెరుపు.

## రామలింగేశ్వర ఆలయంలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

**యాదాద్రి, శుభ తెలంగాణ :** యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవాలయం అనుబంధ ఆలయమైన శ్రీ పర్వత వర్ధినీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి అందులో భాగంగా నేడు ఐదవ రోజు శ్రీ మహాలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనం ఇస్తున్న అమ్మవారు భక్తులు అమ్మవారి దర్శనం చేసుకుని మరియు ప్రాతఃకాల పూజ అర్చనలు పారాయణములు గాయత్రీ జపములు లలిత సహస్రనామార్చన మధ్యాహ్న పూజ నీరాజన మంత్రపుష్పములు తీర్థప్రసాద వితరణ జరిగినది.... సాయంకాలం శ్రీదేవి నవావరణ పూజ సహస్రనామార్చన నీరాజనం మంత్రపుష్పములు తీర్థ ప్రసాద వితరణ జరుగును అని అర్చకులు తెలిపారు.

## నవంబర్ 2 నుంచి అయోధ్యలో శ్రీ మహా నారాయణ దివ్య రుద్ర సహిత శత సహస్ర చండీ విశ్వశాంతి మహాయాగం

**హైదరాబాద్ :** విశ్వమంతట శాంతి నెలకొనాలని కాంక్షిస్తూ పవిత్ర అయోధ్య నగరంలో నవంబర్ 2 నుంచి డిసెంబర్ 28 వరకు శ్రీ మహా నారాయణ దివ్య రుద్ర సహిత శత సహస్ర చండీ విశ్వశాంతి మహా యాగాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వహణ కమిటీ సభ్యులు మాజీ టీటీడీ ఈ ఓ ఎల్వి సుబ్రమణ్యం తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మహా యాగానికి సంబంధించిన బ్రోచర్ ను సత్యమూర్తి, వెంకటేశ్వరరాజు, మూర్తి లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్, శ్రీ కంచి కామాక్షి పీఠం, చిన్మయి సేవా ట్రస్ట్ ల సంయుక్త ఆధ్వర్యంలో 57 రోజులపాటు యాగాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 900 మంది వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ యాగం నిర్విరామంగా కొనసాగుతుందని తెలిపారు. భక్తి శ్రద్ధలతో కొనసాగనున్న మహా యాగం సందర్భంగా ప్రతినిత్యం పదివేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెప్పారు. 14 నిత్య హోమాలు 2 యాగాలు ప్రత్యేకంగా కొనసాగుతాయని అన్నారు. ప్రత్యేకంగా నిర్వహిస్తున్న యాగాలలో పాల్గొనదల్చిన వారు తమ పేరును నమోదు చేసుకోవాలని తెలిపారు.

## విద్యుత్ షాక్తో ఇద్దరు మృతి నలుగురికి గాయాలు

**మేడ్చల్, శుభ తెలంగాణ :** విద్యుత్ షాక్ తగిలి ఇద్దరు కార్మికులు మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది .స్థానికుల వివరాలు ప్రకారం గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని కండ్లకోయ గ్రామంలో శ్రీనివాస్ లాజిస్టిక్ గోదాన్లో కంపెనీ షిఫ్టింగ్ కోసం విష్ణు ఎంటర్ప్రైజెస్ చెందిన 6 మంది కార్మికులు ఉపాధికి వచ్చారు.సోమవారం మధ్యాహ్నం పనిచేస్తుండగా కదిలే నిచ్చెన 11కేవీ వైర్ కు తగిలింది. దీంతో పనిచేస్తున్న కార్మికులు ఇద్దరు గుడు బైట(26),పువా మంజహి (25) అక్కడికక్కడే మృతి చెందగా మరో నలుగురిని గాయాలయ్యాయి . గాయాలైన వారిని చికిత్స నిమిత్తం స్థానికంగా ఉన్న సీఎంఆర్ హాస్పిటల్ కి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు మేడ్చల్ సిఐ సత్యనారాయణ తెలిపారు.

## సెక్రటేరియట్ ఎఫ్టీఎల్లో ఉంటే లేని ఇబ్బంది.. పేదల ఇండ్లు ఉంటే ఏంటి?

**ప్రభుత్వంపై అసదుద్దీన్ ఒవైసీ ప్రశ్నల వర్షం**

**హైదరాబాద్, శుభ తెలంగాణ:** హైడ్రా కూల్చివేతలపై ఎంఐఎం చీఫ్, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ మరోసారి ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. కొన్ని ప్రభుత్వ భవనాలను ఎఫ్టీఎల్లో కట్టారు.. వాటిని కూల్చేస్తారా అని ప్రశ్నించారు. నెక్లెస్ రోడ్డు కూడా ఎఫ్టీఎల్ పరిధిలో ఉంది తొలగిస్తారా అన్నారు. జీహెచ్ఎంసీ ఆఫీస్, సెక్రటేరియట్, ప్రముఖుల ఘాట్లు ఎఫ్టీఎల్ పరిధిలో ఉన్నాయి. వాటిని కూడా కూల్చేస్తారా అంటూ ఫైర్ అయ్యారు. ఎవ్వరు అడ్డొచ్చిన మూసీ సుందరీకరణ ఆగదంటూ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం సర్వత్రా చర్చనీయాంశం అయింది. నిజామాబాద్ నగరంలోని ఖిల్లారోడ్లో నిర్వహించిన సభలో అసదుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కబ్జాల తొలగింపులో పేదలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు.

05 | Follow: subhatelangana | శుభ తెలంగాణ | మంగళవారం | మేడ్చల్ | 8 అక్టోబర్ 2024 | www. subhatelangana.in



## భూమిని,పరిశ్రమలను జాతీయం చేసి

# కులాన్ని, ప్రైవేటీకరణ రద్దు చేయండి

**ఎవర్నీ నిర్మూలించాల్సిన అవసరం లేదు**

**తడికల శివకుమార్ జిల్లా ఇన్‌చార్జ్ బిఎస్పీ.**




**అక్టోబర్ 7 భద్రాద్రి కొత్తగూడెం , శుభ తెలంగాణ:** దేశంలో ప్రజలను పట్టి పీడిస్తున్న,కులవివక్ష,పేదరికం నిర్మూలించకుండా వ్యక్తులను ,ఉద్యమ సంస్థలను నిర్మూలిస్తే సమస్య పరిష్కారం అవుతుందా అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి జిల్లా ఇన్ చార్జ్ ప్రశ్నించారు. ఈ మేరకు ప్రెస్ నోట్ విడుదల చేశారు. ఈ సంధరరేగా లేఖలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వేల సంవత్సరాలుగా దేశ ప్రజలను పట్టి పీడిస్తున్న కుల వ్యవస్థ, పేదరికాన్ని నిర్మూలించడానికి ప్రజాస్వామ్య యుతం గా ఏర్పడుతున్న ప్రభుత్వాలు కులనిర్మూలనకు ,పేదరిక నిర్మూలనకు పాటుపడకుండా మతోన్మాదాన్ని రెచ్చగొడూతూ రాజ్యాంగ మౌళిక సూత్రాలను అపహాస్యం చేస్తూ సాగిస్తున్న పాలన ద్వారా దేశం లో అనేక సమస్యలు స్థిరీకరించ బడ్డాయని వాటి మూలంగా నక్సలైట్ వంటి ఉద్యమ సంస్థలు ఏర్పడ్డాయని అప్రజాస్వామికంగా రాజ్యాంగ విరుద్ధంగా ఆ తరహా సంస్థలు ఏర్పడ్డప్పటికి వాటి భావజాలం నుండి ప్రజల్ని వేరు చేయడానికి శాంతి యుతమైన ,రాజ్యాంగ భద్దమైన పాలన చేయకుండా వారిని అంతమొందిస్తే సమస్య పరిష్కారం అవుతుందనుకోవడం అవివేకం అవుతుందని. రాజ్యాంగ రూపశిల్పి బాబాసాహెబ్ అంభేథ్కర్ చేప్పిన విధంగా కుల నిర్మూలన చేసి ,భూమి ని,పరిశ్రమలను జాతీయం చేస్తే సమస్య పరిష్కారం ఆవుతుందని.అంతే గానీ సమస్య లోతుపాతులు అధ్య యనం చేయకుండా వ్యక్తులను ,సంస్థలను నిర్మూలిస్తే సమస్య పరిష్కారం కాదని పనిగట్టుకొని తేథీలను నిర?యించుకొని మరీ మావోయిస్ట్ ల ఏరి వేతకు చూపిస్తున్న ఉత్సాహం ప్రభుత్వాలు ప్రజా సమస్యల నిర్మూలనకు చూపితే బావుంటుందని ఎద్దేవా చేశారు.

## షాపింగ్ మాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు





**అక్టోబర్ 7 భద్రాద్రి కొత్తగూడెం, శుభ తెలంగాణ:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణం అశోక్ నగర్ నందు నూతనంగా ప్రారంభించనున్న జీవి మాల్ షాపింగ్ మాల్ కు ముఖ్యఅతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి జీవి మాల్ ను ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అనంతరం జీవి మాల్ లోని రకరకాల డిజైన్స్ దుస్తులను వీక్షించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాయం విలేకరులతో మాట్లాడు తూ మణుగూరు పట్టణంలో జీవి మాల్ నీ ప్రారంభిం చిన జీవి మాల్ అధినేత గుర్రం ఉమామహేశ్వరరావు కి శుభాకాంక్షలు తెలియజేశారు జీవిమాల్లో బట్టలు కొనుగోలు చేయాలంటే కొత్తగూడెం ఖమ్మం హైదరా బాద్ ఇలా అనేక ప్రాంతాలకు వెళ్ళవలసి ఉండేదని కానీ ఈ రోజున మన మణుగూరు పట్టణంలోనే జీవి మాల్ ఓపెన్ చేయడం వలన ప్రజలకు ఇతర జిల్లాలకు వెళ్లకుండా మణుగూరు పట్టణంలోనే క్వాలిటీతో దుస్తులు అందుబాటులో దొరుకుతాయని జీవి మాల్ సంస్థకు అన్ని విధాలుగా సాయ సహకారాలు అంది స్తామని తెలియజేసి మణు గూరు మండల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగిం చుకోవాలని తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమానికి, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్, దోసపాటి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి




**సూర్యా పేట అక్టోబర్ 7 , శుభ తెలంగాణ:** రజకులను ఎస్సీ జాబితాలో చేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం శాఖ పరమైన అన్ని చర్యలు చేపట్టాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వాన్ని కి విజ్ఞప్తి చేశారు.

సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయం ధర్మభిక్షం భవన్ లో జరిగిన తెలంగాణ రజక వ ృత్తిదారుల సమాఖ్య జిల్లా కన్వీనర్ కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రజక ఫెడరేషన్ కు వెంటనే పాలకమండలి ఏర్పాటు చేసి జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయిం చాలని, రజక వ ృత్తిదారులకు ఉన్న అన్ని ప్రభుత్వం జీవోలను రాష్ట్రవ్యాపితంగా అన్ని శాఖల ద్వారా పూర్తిగా అమలయ్యేలా చూడాలని రజకుల సాంఘిక భద్రత చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని ఆయన కోరారు 50 సంవత్సరాలు నిండిన ప్రతి రజక వ ృత్తిదారుడికి నెలకు 5000 పెన్షన్ మంజూరు చేయాలని దోబీ గట్ల పరిరక్షణ మౌలిక వసతులు కల్పన నూతన కేటాయింపులు జరపాలని ఆయన ప్రధానంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా సిపిఐ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రజక వ ృత్తిదారుల సమాఖ్య నాయకులు నిమ్మల శ్రీనివాస్, చెరుకు సింహాద్రి యల్లంల యాదగిరి ఖమ్మం పాటి రాము చిలక రాజు శ్రీను, పట్టణ సిపిఐ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు బాధే నరసయ్య కొమ్రరాజు వెంకట్ పోరండ్ల వెంకన్న బోనగిరి నాగమ్మ ఉల్లెందుల అరుణ పాల్గొన్నారు. అనంతరంనూతన కన్వినింగ్ కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ జిల్లా కన్వీనర్ గా ఖమ్మం పాటి రాము, కోకన్వీనర్ గా చిలక రాజు శ్రీను ఎన్నిక కాగా, కమిటీ సభ్యులుగా వెంకన్న, కొమ్రరాజు వెంకట్ ,పోరండ్ల వెంకన్న, బోనగిరి నాగమ్మలు ఎన్నికయ్యారు.

## మాదిగలకు అన్యాయం చేస్తున్న రేవంత్ ప్రభుత్వం

**అసెంబ్లీలో హామీ ఇచ్చిన ప్రకారం ఉద్యోగ నియామకాలు చేపట్టాలి**

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్**



**కాల్వ శ్రీరాంపూర్: ? శుభ తెలంగాణ** మహా జననేత మాన్య శ్రీ మందకృష? మాదిగ ఆదేశాల మేరకు మాదిగ ఉపకులాల విద్యార్థి విభాగం మరియు నిరుద్యోగులు నిరసన కార్యక్రమంలో పాల్గొనాలని తెలియజేస్తూ సోమవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబాల రాజేందర్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో అంబాల రాజేందర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ప్రకారం ఉద్యోగ నియామకాలు చేపడతామని అవసరమైతే అందుకోసం ఆర్డినెన్స్ తీసుకొస్తామని అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని రెండు నెలలు గడుస్తున్నా కూడా కాలయాపన చేస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరికి నిరసనగా ఈనెల 9 వ తేదీన అంబేద్కర్ విగ్రహాల వద్ద నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయాల వరకు నిరసన ప్రదర్శనలు ఉంటాయని ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని చెప్పడం జరిగింది ఆయన వెంట జిల్లా నాయకులు పుల్లూరి సాగర్, కొంద్ర వివేక్, పాల శంకర్, సదానందం, బొల్లి స్వామి, చిన్న స్వామి, పుల్లూరి సదానందం తదితరులు పాల్గొన్నారు

## సన్న వడ్ల కు 1 క్వింటాకు రూ .500 బోనస్ ప్రకటించిన ప్రభుత్వం



**మఠంపల్లి అక్టోబర్ 7 , శుభ తెలంగాణ :** మఠంపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం సమీక్ష సమావేశం ఎమ్మార్వో మంగా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం సన్న రకాల ధాన్యానికి ఒక క్వింటా కు 500 రూపాయల బోనస్ ప్రకటించిన ద ృశ్య, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయుటకై సమీక్ష సమావేశం నిర్వహించామని , సంబంధిత అధికారులకు ,ఎమ్మార్వో మంగ తెలియజేశారు. ఈ సమావేశంలో ఎం ఏ ఓ శ్రీనివాస్,, ఏపి యం సౌజన్య, ఏ ఈ ఓస్ భవన్, శ్రావ్య ,సునీత, సీఈవో తిరుపతయ్య,సీసీలు నరసింహారావు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గారం మున్నూరు కాపు సంఘం



## అధ్యక్షులుగా జాబు పోచన్న

**బుగ్గారం,అక్టోబర్ 7 , శుభ తెలంగాణ :** బుగ్గారం గ్రామ మున్నూరు కాపు ఐక్య సంఘం అధ్యక్షులుగా సోమవారం జాబు పోచన్న ఎన్నికయ్యారు. అధ్యక్ష పదవికి ముగ్గురు అభ్యర్థులు పోటీ పడగా స్థానిక పోచమ్మ ఫంక్షన్ హాల్ లో సోమ వారం ఎన్నికలు నిర్వహించారు. గ్రామం లోని ఆరు వేర్వేరు సంఘాలకు చెందిన మున్నూరు కాపు ప్రతి నిధులు ఓట్లు వేశారు. ఈ ఎన్నికల్లో జాబు పోచన్న కు అత్యధిక ఓట్లు పోలవడంతో ఆయన విజయం సాధించారు.

అనంతరం పూర్తి స్థాయి కమిటీని నియామకం చేశారు.

ఉపాధ్యక్షులుగా 1) దసర్తి పూర్ణ చంధర్, 2) దసర్తి రవి,

ప్రధాన కార్యదర్శిగా గంజి పరంధాములు, కోశాధికారులుగా 1) నూర పొషన్న, 2) జంగ ప్రవీణ్, ప్రచార కార్యదర్శిగా కప్పల శంకరయ్య లను నియమించారు.

## డిజిటల్ కార్డుతో ప్రజలందరికీ ప్రయోజనం

**అగ్రహారం గ్రామ మాజీ ఉప సర్పంచ్ మల్లెల ఉపేందర్**



**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ , శుభ తెలంగాణ** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న డిజిటల్ కార్డుతో ప్రజలందరికీ ప్రయోజనం చేకూరుస్తుందని అగ్రహారం గ్రామ మాజీ ఉపసర్పంచ్ మల్లెల ఉపేందర్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ఆరోగ్యంగా హెల్త్ కార్డులను అందజేస్తుంద న్నారు. ప్రభుత్వ పథకాల ఎంపికలో అరులైన వారందరికీ అందేందుకు డిజిటల్ కార్డును ప్రభుత్వం ప్రవేశపెడుతుం దన్నారు. సంక్షేమం, అభివ ృద్ధి ఎజెండాగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న డిజిటల్ కార్డుతో ప్రజలందరికీ ప్రయోజనం చేకూరుస్తుందని అన్నారు. ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ఆరోగ్యంగా హెల్త్ కార్డులను అందజేస్తుంద న్నారు. ప్రభుత్వ పథకాల ఎంపికలో అరులైన వారందరికీ అందేందుకు డిజిటల్ కార్డును ప్రభుత్వం ప్రవేశపెడుతుం దన్నారు. సంక్షేమం, అభివ ృద్ధి ఎజెండాగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



**కామారెడ్డి, అక్టోబర్ 07, శుభ తెలంగాణ** కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుచున్నదనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని అర్జీదారుల నుండి పలు సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. అర్జీదారుని సమస్యను పరిశీలించి సంబంధిత శాఖ అధికారి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఆయా అర్జీదారునికి తన దరఖాస్తు పై తీసుకున్న చర్యల గురించి సమాచారం అందించాలని అధికారులకు దిశా నిర్దేశం చేసారు. సోమవారం రోజున 82 దరఖాస్తులు రావడం జరిగిందని అధికారులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివ ృద్ధి అధికారి సురేందర్,

# ఖర్జూరాలే కాదు వాటి గింజలు కూడా మేలు చేస్తాయి



ఖర్జూరాలు అంటే చాలా మందికి ఇష్టం. వీటి టేస్ట్ బాగుంటుంది కాబట్టి ఫ్యాన్స్ ఎక్కువ ఉంటారు. ప్యాకెట్స్ లో తీసుకుంటే రూ. 10 కాబట్టి పిల్లలు కూడా చాలా ఇష్టంగా తింటారు. ఇక కిలో తీసుకున్నా కూడా కాస్త తక్కువ రేటు ఉంటుంది కాబట్టి చాలా మంది ఇష్టంగా తింటారు. అయితే ఈ ఖర్జూరాలను డేట్స్ అని పిలుస్తారు.. ఇవి మన ఆరోగ్యానికి ఎన్నో విధాలుగా మేలు చేస్తాయి. అయితే మనలో ప్రతి ఒక్కరూ ఖర్జూర పండును తినేసి దాని విత్తనాలను పనికిరావని పారేస్తుంటారు. కానీ ఈ గింజలు కూడా మనకు ఎన్నో విధాలుగా ఉపయోగపడతాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఖర్జూరంలో ఐరన్, కాల్షియం, ఫైబర్, ప్రొటీన్, పొటాషియం, మెగ్నీషియం, విటమిన్ బి-6 అధికంగా ఉంటాయి. శరీరంలో ఐరన్ కంటెంట్ పెరగడం నుంచి రక్త ఉత్పత్తిని ఉత్తేజపరిచే వరకు, ఖర్జూరాలు ఎన్నో ప్రయోజనాలను చేకూరుస్తాయి. ఖర్జూరంలో ఫైబర్, పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు వంటి ముఖ్యమైన పోషకాలు కూడా ఇందులో ఉంటాయి. అయితే ఈ ఖర్జూరాలు తిని గింజలను ఉమ్మేస్తుంటారు కదా. కానీ అలా చేయకుండా వాటిని ఉపయోగిస్తే చాలా ప్రయోజనాలు ఉంటాయి. అవేంటంటే? ఖర్జూరం గింజలతో కాఫీని తయారు చేసుకోవచ్చు. దీని కోసం ఖర్జూరాలను ఎండబెట్టి మెత్తగా పౌడర్ చేసుకోవాలి. దీన్ని నీళ్లలో నానబెట్టి మళ్లీ ఎండబెట్టి ఖర్జూరం సిరప్ దాల్చిన చెక్క, యాలకుల పొడి, వేసి ఆ తర్వాత వాటికి వేడి పాలు కలిపి కాఫీని తయారుచేసుకోవాలి. ఇది ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది అంటున్నారు నిపుణులు.ఖర్జూర గింజలను బాడీ స్క్రబ్ గా ఉపగించవచ్చు. ఈ బాడీ స్క్రబ్ వల్ల మీ శరీరంలోని మృతకణాలు తొలిగిపోతాయి. ఇందుకోసం ఖర్జూరం గింజలను పొడిగా చేసుకోవాలి. అందులో కావాల్సినంత మేర పెరుగును వేసి చిక్కటి పేస్ట్ లా చేసుకోవాలి.. దీన్ని శరీరానికి అప్లై చేసి స్క్రబ్ చేయండి. కోకో పౌడర్ ను ఉపయోగించే వారు దాని ప్లేస్ లో బేకింగ్ ఖర్జూర గింజలను ఉపయోగించవచ్చు. అయితే వీటిని ఎక్కువగా మాత్రం ఉపయోగించకూడదు. లిమిట్ లో ఉపయోగించాలి. దీని వల్ల ఎలాంటి హాని జరగదు. ఖర్జూరం గింజలను మొక్కలకు కంపోస్ట్ కూడా ఉపయోగించవచ్చు. ఇందుకోసం ఖర్జూరం గింజలను పగులగొట్టి పొడి చేయండి. దీన్ని మట్టిలో కలపండి. దీన్ని మొక్కలకు ఎరువుగా వేస్తుంటారు కూడా. ఈ ఎరువు వల్ల మంచి పోషకాలు అందుతాయని నిపుణులు చెబుతున్నారు.

# బంతిపువ్వులో అనేక ఔషధగుణాలు



సాధారణంగా మనం పూజకు, అలంకరణకు ఉపయోగించే బంతి పువ్వులో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. పురాతన కాలం నుండి ఈ పువ్వులు, ఆకులను ఔషధంగా ఉపయోగిస్తున్నారు.మేరిగోల్డ్ పువ్వులో దాగి ఉన్న ఔషధ మూలకాలు వ్యాధులతో పోరాడడంలో ప్రభావవంతంగా పనిచేస్తుందంటున్నారు ఆయుర్వేద వైద్యనిపుణులు. ఈ పువ్వులో దాగి ఉన్న అనేక ఔషధ గుణాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.. పురాతన కాలంలో ప్రజలు పువ్వులు, ఆకులను ఔషధంగా ఉపయోగించారు. మేరిగోల్డ్ ఫ్లవర్ కూడా వాటిలో ఒకటి. ఇది ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, వ్యాధులను నయం చేయడానికి ఉపయోగించేవారు. చాలా మంది ఆయుర్వేద వైద్యులు ఇప్పటికీ ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. మేరిగోల్డ్‌లో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. మేరిగోల్డ్ పువ్వులలో యాంటీ ఫంగల్, యాంటీ-అలెర్జీ, యాంటీ-ఆక్సిడెంట్ లక్షణాలు ఉన్నాయి. ఇవి చర్మ సమస్యలతో పాటు క్యాన్సర్, ట్యూమర్‌ల వంటి తీవ్రమైన వ్యాధులతో పోరాడడంలో సహాయపడతాయి. బంతి పువ్వులలో విటమిన్ ఎ, విటమిన్ బి, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి అనేక రకాల వ్యాధులతో పోరాడే శక్తిని ఇస్తాయి. ఇది ముఖ్యంగా జుట్టు రాలడం, చుండ్రు, తలలో ఫంగస్ వంటి జుట్టు సమస్యల చికిత్సలో ఉపయోగిస్తారు. దీని కారణంగా జుట్టు ఆరోగ్యంగా, బలంగా ఉంటుంది.వైద్య నిపుణుల ప్రకారం చుండ్రును తొలగించడానికి బంతి పువ్వులు, వేప ఆకులను ఉపయోగించడం సహజమైన మార్గమని చెబుతున్నారు. దీనికోసం ఈ రెండింటిని రెండు కప్పుల నీటిలో వేసి మరిగించి, నీరు సగానికి తగ్గినప్పుడు, అందులో నూనె కలిపి తలకు పట్టించాలని చెబుతున్నారు. మేరిగోల్డ్ పువ్వులు, దాని ఆకులలో ప్రోటీన్లు ఉంటాయి. ఇవి జుట్టు పెరుగుదలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ ఆకులను, కొబ్బరినూనెలో వేడి చేసి, చల్లారాక జుట్టుకు నూనెలా రాసుకోవాలి. ఇలా చేయడం ద్వారా జుట్టు అందంగా నిగనిగలాడుతుందంటున్నారు నిపుణులు.

# ఆ సమస్యలు ఉన్నవారు కొబ్బరి నీళ్లు తాగుతున్నారా!



కొబ్బరి నీళ్ళు తాగడం వల్ల చాలా ప్రయోజనాలు కలుగుతాయని అందరికీ తెలుసు. ఎందుకంటే ఇందులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. దీన్ని తాగడం వల్ల డీహైడ్రేషన్ సమస్య తలెత్తదు.అలాగే శరీరంలోని విషపదార్థాలను బయటకు పంపడంలో కొబ్బరి నీళ్ల సహాయపడతాయి. వ్యాయామం తర్వాత కొబ్బరి నీళ్లు తాగడం వల్ల కండరాలకు చాలా ఉపశమనం కలుగుతుందంటున్నారు నిపుణులు. ఇవన్నీ కొబ్బరి నీళ్ల వల్ల కలిగే ప్రయోజనాలే.. కానీ దీన్ని తాగడం వల్ల ప్రయోజనాలు మాత్రమే కాకుండా కొన్ని తీవ్రమైన నష్టాలు కూడా ఉంటాయని చాలా మందికి తెలిసి ఉండదు. ఔను ఇది నిజమే, కొబ్బరి నీళ్ళు తాగడం వల్ల కొంతమందిలో కొన్ని దుష్ప్రభావాలు కలుగుతాయి. మాయో క్లినిక్ ప్రకారం కొన్ని అనారోగ్య సమస్యలతో బాధపడే వారు కొబ్బరి నీళ్ళు తాగకుండా ఉండడమే మేలంటున్నారు నిపుణులు. లేదంటే వారి సమస్య మరింత తీవ్రమవుతుందంటున్నారు నిపుణులు.

షుగర్ స్థాయి పెరుగుతుంది.. కొబ్బరి నీళ్లను ఎక్కువగా తాగితే రక్తంలో చక్కెర స్థాయి పెరుగుతుంది. ఇందులో కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఈ నీళ్లను అధికంగా తాగడం వల్ల కేలరీలు కూడా పెరుగుతాయంటున్నారు నిపుణులు. వీటిని అధిక పరిమాణంలో తీసుకోవడం వల్ల బరువు పెరగడమే కాకుండా రక్తంలో చక్కెర స్థాయిలను కూడా పెంచుతుంది. డయాబెటిస్ ఉన్నట్లయితే వారు రోజుకు ఒకటి కంటే ఎక్కువ గ్లాసు కొబ్బరి నీటిని తీసుకోవడం మానుకోవాలని చెబుతున్నారు.చర్మ అలెర్జీలు.. కొబ్బరి నీళ్ల తాగడం వల్ల కూడా కొందరిలో అలర్జీ సమస్యలు వస్తాయి. కొబ్బరి నీళ్ళు తాగడం వల్ల అలర్జీ ఉన్నవారిలో దురద, మంట, ఎర్రగా మారడం మొదలైన సంకేతాలు కనిపిస్తాయంటున్నారు నిపుణులు.తక్కువ రక్తపోటు.. తక్కువ రక్తపోటు సమస్య ఉన్నవారు కొబ్బరి నీటిని తీసుకునే ముందు తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించాలంటున్నారు నిపుణులు. కొబ్బరి నీళ్లలో పొటాషియం ఉండడంతో ఇది రక్తపోటు స్థాయిని మరింత తగ్గిస్తుంది. ఇక అధిక రక్తపోటు ప్రమాదం ఉన్నవారు కొబ్బరి నీరు తీసుకోవడం వల్ల ప్రయోజనాలు కలుగుతాయంటున్నారు నిపుణులు. ప్రత్యేకించి ఎటువంటి మందులు లేకుండా బీపీని నార్మల్‌గా ఉంచుకోవాలనుకుంటే కొబ్బరి నీళ్లు మంచి ఎంపిక. జీర్ణవ్యవస్థ పై చెడు ప్రభావం.. కొబ్బరి నీటిని ఎక్కువ మోతాదులో తీసుకుంటే అది జీర్ణవ్యవస్థ పై ప్రభావం చూపుతుంది. ఇందులో అధిక మొత్తంలో పొటాషియం ఉంటుంది. అదనపు పొటాషియం విరేచనాలకు కారణమవుతుంది. కడుపు ఉబ్బరంతో బాధపడుతున్నప్పటికీ ఎక్కువగా కొబ్బరి నీటిని తీసుకోవడం మానుకోవాలని చెబుతున్నారు. ఒక్కోసారి కొబ్బరి నీళ్లు ఎక్కువగా తాగడం వల్ల పొట్టలో అదనపు నీళ్లు పేరుకుపోతాయంటున్నారు. దీని వల్ల కడుపు ఉబ్బరం, అపానవాయువు ఏర్పడుతుందట.

# అలాంటి వారిలో బ్రెయిన్ క్యాన్సర్ లక్షణాలు..



ప్రపంచవ్యాప్తంగా జరిగే మరణాలకు ప్రధాన కారణాలలో క్యాన్సర్ ఒకటి. 2020లో 1 కోటి మందికి పైగా ప్రజలు క్యాన్సర్ కారణంగా మరణించారు. వీటిలో అత్యంత సాధారణమైనవి రొమ్ము క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, కడుపు క్యాన్సర్. చాలామంది వీటి బారిన పడి అవస్తలు పడుతుంటారు. క్యాన్సర్ కణాలను ఆలస్యంగా గుర్తించడం కూడా చికిత్సను ఆలస్యం చేసి, మరణానికి దారి తీస్తుంది. వాటిలో ఒకటి మెదడు క్యాన్సర్, ఇది అత్యంత ప్రమాదకరం. అందుకే ఈ క్యాన్సర్ ని ప్రారంభ దశలోనే గుర్తించడం చాలా ముఖ్యం. మరి ఈ క్యాన్సర్ లక్షణాలు ఏంటి ఎలా ఉంటాయో తెలుసుకుందాం. మెదడు క్యాన్సర్ లక్షణాలు అనేక రకాలుగా ఉండవచ్చు. కానీ చాలా సాధారణ లక్షణాలు అవి ఏంటంటే తలనొప్పి, ఇది ఉదయం ఎక్కువగా వస్తుంటుంది. ఇతర లక్షణాలు వాంతులు, చూపు మందగించడం, నడవడానికి, మాట్లాడటానికి ఇబ్బంది, శరీరం ఒక సగం తిమ్మిరి ఉంటాయి. ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. ఈ లక్షణాలు మహిళల్లో ఎక్కువగా కనిపిస్తాయి. కొన్నిసార్లు ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో బాధపడేవారిలో కూడా మెదడు క్యాన్సర్ లక్షణాలు కనిపిస్తాయి. దీని నివారణ సాధ్యమే. ఇది ప్రధానంగా కణితి పరిమాణం, స్థానం మీద ఆధారపడి ఉంటుంది. ఆపరేషన్ ద్వారా కణితిని తొలగించగలిగితే మంచిది.

# చికెన్ లివర్ ఆరోగ్య ప్రయోజనాలు



చాలామందికి నాన్‌వెజ్ అంటే చాలా ఇష్టం ఉంటుంది. అలాగే కొంత మందికి అయితే ముక్క లేనిదే ముద్ద దిగదు. అయితే నాన్‌వెజ్‌లో చికెన్, మటన్, ప్రాన్స్ అని రకరకాలుగా ఉంటాయి. వాటిలో ముఖ్యంగా ఎక్కువగా ఇష్టపడేది చికెన్ అనే చెప్పుకోవచ్చు. ఎందుకంటే.. సామాన్యులు సైతం కొనుక్కొని తినే ధర అందుబాటులో ఉంటుంది. అయితే చాలామంది చికెన్‌తో పాటు చికెన్ లివర్‌ను కూడా ఎంతో ఇష్టంగా తింటారు. వీటిని తినడం వల్ల చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని అంటున్నారు నిపుణులు. మరి ఆ లాభాలేంటో ఇప్పుడు మనం చూద్దాం..చికెన్ లివర్‌లో సెలీనియం ఉంటుంది. అది గుండె జబ్బుల నుంచి రక్షణనిచ్చి.. హార్ట్ సమస్యల్ని దూరం చేస్తుంది. ఈ రోజుల్లో గుండె సమస్యలు విపరీతంగా పెరిగిపోయాయన్న సంగతి తెలిసిందే. అలాంటి వాటి నుండి బయట పడాలంటే చికెన్ లివర్‌ని తీసుకోవడం మంచిది. అలాగే లివర్‌లో ఉండే ఫోలేట్ లైంగిక సామర్థ్యాన్ని పెంచేందుకు ఉపయోగపడుతుంది. అదేవిధంగా వీటిని తినడం వల్ల కండరాలు బలంగా ఉంటాయి. చికెన్ లివర్‌ని తీసుకోవడం వలన క్యాన్సర్ ప్రమాదం నుంచి కూడా బయటపడవచ్చని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. అలాగే వీటిలో ఉండే పోషకాలు రక్తాన్ని ఆరోగ్యంగా ఉండటమే కాకుండా బ్రెయిన్ పని తీరును కూడా మెరుగు పరుస్తుంది. చికెన్ లివర్‌లో విటమిన్ ఎ ఉంటుంది. ఇది కంటిచూపును మెరుగుపరుస్తుంది. అదేవిధంగా ఎవరైన పోషకాహార లోపంతో బాధపడే వాళ్ళు ఉంటే చికెన్ లివర్‌ని తీసుకుంటే ఆ సమస్య నుండి బయటపడవచ్చు. ఇలా చికెన్ లివర్‌ని తీసుకోవడం వలన ఎన్నో రకాల సమస్యల నుండి విముక్తి పొంది ఆరోగ్యంగా హ్యాపీగా ఉండవచ్చు.

Edited, Printed, Published & Owned by Sri N.Chandra Shekhar, Printed at Laxmi Printers, D.No: 1-1-149/A, Gandhi Nagar, Kapra Mandal, Ecil, Medchal District. Telangana. Corporate Office : RamaKrishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India. Website: www.subhatelangana.in Gmail : subhatelangana@gmail.com Cell : 7799911110